GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

Spot Speed NEWS

T MEDIA

న్యూస్ ఏజెన్సీ & మీడియా కన్సల్టెన్సీ

రి.నెం. 100/2020

APGVB రోడ్, మామిళ్ళగూడెం, ఖమ్మం. సెల్ : 8919710365

మా సేవలు : ఉపన్యాసాలకు పాయింట్లు,
ప్రెస్ నోట్స్, ప్రత్యేక సంచికలు, యాడ్ డిజైన్స్, పేజ్ మేకింగ్
Please Subscribe : tmedia.net.in

సంపుటి : 7 | సంచిక : 105 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | సోమవారం : డిసెంబర్-23-2024 | పేజీలు : 3


# 2034 లోనే జమిలి ఎన్నికలు


- పదేళ్ల దాకాఛాన్సే లేదు
- ముందుగా నియోజకవర్గాలడీలిమిటేషన్
- రాజ్యాంగ నిపుణులు

**టీ మీడియా, డిసెంబర్ 22, ఢిల్లీ :**

జమిలి ఎన్నికలు జరపాల్సి వస్తే.. అందులో మహిళా రిజర్వేషన్లను కూడా అమలు చేయాలనే డిమాండ్ గట్టిగా వినిపిస్తోంది. మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలంటే.. ముందుగా నియోజకవర్గాల పునర్విభజన చేయాల్సి ఉంటుంది. ఆ డీలిమిటేషన్ జరగాలంటే.. జనాభా లెక్కలు తీయాలి. ఒక్క జమిలికి ఇన్ని లింకులు ఉన్నాయాఇదే బాటమ్ లైన్. మరో పదేళ్ల దాకా.. దేశమంతా ఒకేసారి ఎన్నికలు జరపడానికి ఛాన్సే కనిపించడం లేదు. సొంత స్టేట్‌మెంట్లు కావు ఇవి. రాజ్యాంగ నిపుణులు చెబుతున్న లెక్క ఇది. రాజకీయ విశ్లేషకులు సైతం.. 2034లో జరిగే సాధారణ ఎన్నికలకే 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' సాధ్యం అవుతుందనేది ఓ థియరీ.

కొన్ని రాజకీయ పార్టీలు 2027కే జమిలి వచ్చేస్తుంది. మహా అయితే మరో రెండున్నరేళ్లే తాము ప్రతిపక్షంలో ఉంటాం అని ఆశ పడుతున్నాయి. అందులో తప్పులేదనుకోండి. కాని, అవన్నీ అడియాశలే అనేది నిపుణుల





వాదన. 2029 వరకు ఏయే రాష్ట్రాలకు గడువు ఉందో.. ఆ ప్రభుత్వాలన్నీ యాజ్ ఇట్ ఈజ్‌గా కొనసాగుతాయి. మరోవైపు.. మహిళా రిజర్వేషన్ చట్టం అమలు కూడా 2029లోనే సాధ్యం అవుతుందా లేక 2034లోనే అమలు చేస్తారా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇంతకీ.. జమిలి ఎన్నికలపై గానీ, మహిళా రిజర్వేషన్లపై గానీ%%% ఇంత హడావుడి చేసి వీటి అమలు ఇప్పుడు కాదు.. మరో పదేళ్లకు జరుగుతాయి అని ఎందుకు అంటున్నారు? దాని వెనక ఉన్న లాజిక్ ఏంటి? ఎందుకని దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు జరపడానికి, మహిళా రిజర్వేషన్ల అమలుకు పదేళ్లు ఎందుకు పడుతుందో తెలుసుకుందాం..!

**జమిలి జరపాలన్నది బీజేపీ కల**

ముందుగా వన్ నేషన్-వన్ ఎలక్షన్ గురించి చూద్దాం. జమిలి ఎన్నికలు జరపాలన్నది భారతీయ జనతా పార్టీ కల. 2014లో బంపర్ మెజారిటీతో అధికారంలోకి వచ్చినప్పుడే అంతా ఫిక్స్ అయ్యారు ఇక జమిలి తథ్యం అని. 2019లో అంతకుమించి మెజారిటీతో గెలిచారు. అయినా సరే.. పదేళ్ల పాటు జమిలి తుట్టెను కదిలించలేదు. 2024లో మెజారిటీ తగ్గి సంకీర్ణానికి వచ్చినప్పుడు.. జమిలి జోలికి బీజేపీ వెళ్లదు అనే అనుకున్నారంతా. అనూహ్యంగా జమిలికి సై అంటూ లోక్‌సభలో బిల్లును సైతం ప్రవేశపెట్టింది బీజేపీ. ఇప్పటి వరకు ఉన్న అంచనాలు ఏంటంటే.. ఇకపై సాధారణ ఎన్నికలు జరిగితే అది జమిలి ఎన్నికలే అని. ఇంకొంత మంది ఆశావహులు ఏకంగా 2027కే జమిలి వచ్చేస్తుందని అభిప్రాయపడుతున్నారు. ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు అయితే.. జమిలి వచ్చినా 2029 వరకు ఆంధ్రప్రదేశ్‌లో తమ కూటమి ప్రభుత్వం కచ్చితంగా కొనసాగుతుందని ముందు నుంచి చెబుతున్నారు.

**రామ్‌నాథ్ కోవింద్ సిఫార్సులు ఏంటీ..?**

ఎవరి అంచనాలు వాళ్లకుండొచ్చు. ఎవరి అభిప్రాయాలు వాళ్లు చెప్పొచ్చు. కాని.. వాస్తవం అంటూ ఒకటి ఉంటుందిగా. బిల్లును క్షుణ్ణంగా చదివిన నిపుణులు.. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ సిఫార్సులను ఔపోశన పట్టిన విశ్లేషకులు.. అందులోని వాస్తవాన్ని బయటపెడుతున్నారు. బిల్లును ఆమూలాగ్రం చదివాక అర్థమవుతున్నదేంటంటే.. 'మరో పదేళ్ల వరకు జమిలి ఎన్నికలు ఉండబోవు' అనే ముగింపుకు వచ్చారు. ఎన్నికలు జరపడానికేముంది? కేంద్రంలోని ప్రభుత్వం ఇలా అనుకుంటే అలా పెట్టేయొచ్చు. అలాంటిది పదేళ్లు

మిగతా 4లో..

# అల్లు అర్జున్ ఇంటిపై రాళ్ల దాడి

- భారీగా మోహరించిన పోలీసులు
- రేవతి మరణానికి కారణమంటూ నినాదాలు

**టి మీడియా, డిసెంబర్ 22 ,హైదరాబాద్ బ్యూరో :**



విద్యార్థి సంఘాల ఆందోళనతో జూబ్లీహిల్స్‌లోని నటుడు అల్లు అర్జున్ ఇంటి వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. రేవతి మరణానికి అల్లు అర్జున్ కారణమంటూ నినాదాలు చేశారు. రేవతి కుటుంబానికి రూ.కోటి పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో కొందరు అల్లు అర్జున్ నివాసంపై రాళ్లు విసిరారు. ఆయన ఇంట్లోకి దూసుకెళ్లేందుకు ప్రయత్నించారు. రాళ్లు తగిలి అల్లు అర్జున్ ఇంటి ఆవరణలోని పూల కుండీలు ధ్వంసమయ్యాయి. విద్యార్థి సంఘాల ఆందోళన నేపథ్యంలో అదనపు పోలీసులు బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేశారు. విద్యార్థుల ఆందోళన సమయంలో అల్లు అర్జున్ ఇంట్లో లేరు. సమాచారం తెలుసుకున్న ఆయన మామ చంద్రశేఖర్‌రెడ్డి అక్కడికి చేరుకుని ఘటనపై ఆరా తీశారు. జరిగిన ఘటనపై సెక్యూరిటీ సిబ్బంది జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం ఆందోళన చేస్తోన్న ఆరుగురిని అరెస్టు చేసిన పోలీసులు పీఎస్‌కు తరలించారు. అనంతరం అల్లు అర్జున్ ఇంటి వద్ద పోలీసులు భారీగా మోహరించారు.

అల్లు అర్జున్ నివాసంపై విద్యార్థి సంఘాల రాళ్ల దాడిపై ఆయన తండ్రి అల్లు అరవింద్ స్పందించారు." మా ఇంటి ముందు జరిగిన ఘటన అందరూ చూశారు. ఇలాంటి ఘటన ఎవరికీ జరగకూడదు. అందరూ సంయమనం పాటించాలి. అదే మంచిది. తొందరపడి ఎలాంటి చర్యలకు దిగొద్దు " అని తెలిపారు. అలాగే ఘటనకు సంబంధించిన వివరాలు సేకరించేందుకు పోలీసులు అల్లు అర్జున్ ఇంట్లోకి వెళ్లారు. ఇంట్లోని వ్యక్తుల నుంచి సమాచారం సేకరించారు. అల్లు అర్జున్ ఇంటి వద్ద బయటి వ్యక్తులను నిల్చోకుండా పోలీసులు పంపిస్తున్నారు.

## సంధ్య థియేటర్ ఘటనపై వీడియో విడుదల

ఈ ఘటనకు ముందు పుష్ప-2 సినిమా విడుదల కారణంగా డిసెంబరు 4న సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనపై హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ సీసీ ఫుటేజ్‌తో కూడిన వీడియోను విడుదల చేశారు. ఏ నిమిషంలో ఏం జరిగిందనే దృశ్యాలను పొందుపరుస్తూ ప్రజెంటేషన్ ఇచ్చారు. డిసెంబరు 4న సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనపై మీడియా అడిగిన ప్రశ్నలకు సీపీ సమాధానం ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సంధ్య థియేటర్ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని, న్యాయ పరమైన సలహాలు తీసుకుని ముందుకెళ్తామని తెలిపారు. బౌన్సర్లు ఇకపై పోలీసులను ముట్టుకున్నా, మిస్ బిహేవ్ చేసినా వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. దీనిపై పూర్తి బాధ్యత సప్లై ఏజెన్సీలదేనన్నారు. ప్రజలకు ఇబ్బంది గురించి ఆలోచించే బాధ్యత కూడా వీఐపీలదే అని సీపీ ఆనంద్ స్పష్టం చేశారు.

# సీఎం భద్రత భారీగా కుదింపు

- సెక్యూరిటీ డ్యూటీలోకి అటానమస్ డ్రోన్
- బందోబస్తు హడావుడికి దూరంగా సీఎం చంద్రబాబు



**టి మీడియా, డిసెంబర్ 22 ,అమరావతి బ్యూరో:**

ముఖ్యమంత్రి అంటేనే చుట్టూ వందలాది మందితో భారీ భద్రత. బయటకొస్తే చాలు అడుగడుగునా ఆంక్షలు, బారికేడ్లు, చెక్ పోస్టులు అబ్బో ఆ హడావుడే వేరులే. కానీ ప్రజల ముఖ్యమంత్రిగా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్న చంద్రబాబు వీటన్నింటికి దూరంగా ఉంటున్నారు. సాంకేతిక సాయాన్ని వినియోగించుకుంటూ తనకున్న భద్రతను గణనీయంగా తగ్గించుకున్నారు. ఎక్కువ మంది పోలీసులు, సిబ్బంది ఉంటే ఎక్కువ భద్రత ఇస్తున్నట్లు కాదని టెక్నాలజీ సాయంతో తక్కువ మందితోనే మెరుగైన భద్రతా ఏర్పాట్లు చేయవచ్చని నిరూపిస్తున్నారు. సీఎం నివాసంలో భద్రత పర్యవేక్షణను చేస్తున్న

**అటానమస్ డ్రోన్ల ప్రత్యేకతలు**

గతంలో జగన్ సీఎంగా ఉన్న సమయంలో హంగూ ఆర్భాటాలతో నానా హడావుడి చేశారు. మితిమీరిన భద్రతతో ప్రజలను అనేక విధాల ఇబ్బంది పెట్టారు. తాడేపల్లి ఇంటి చుట్టూ చెక్ పోస్టులు, అడుగడుగునా బారికేడ్లు, ఆర్మడ్ గార్డ్స్, పబ్లిక్ రోడ్లలో జనాలు తిరగకుండా ఆంక్షలతో సీఎం నివాస చుట్టుపక్కల ప్రాంతాలను పూర్తి నిషేధిత ప్రాంతంగా చేశారు. ప్రత్యేక ఆపరేషన్లకు ఉపయోగించే ఆక్టోపస్ టీం ఫోర్స్‌ను తన ఇంటి చుట్టుపక్కల 24 గంటలు సెక్యూరిటీలో ఉపయోగించారు. ఇంటికి నలుమూలలా నలుగురు స్నైపర్స్‌ను కూడా జగన్ భద్రత కోసం మోహరించారు. బుల్లెట్ ప్రూఫ్ వాహనాలతో మొబైల్ క్యూఆర్టీలు ఏర్పాటు చేసి దేశంలో ఏ ఇతర సీఎంకు లేని స్థాయిలో నాడు సెక్యూరిటీ కోసం కోట్లు ఖర్చు చేశారు. ఏడాదికి 90 కోట్లు ఖర్చు చేసి ప్రత్యేక బలగాలతో 980 మందితో భారీ భద్రత ఏర్పాటు చేసుకున్నారు. కేవలం 121 మంది మాత్రమే: కానీ 4వసారి సీఎంగా ఉన్న చంద్రబాబు మాత్రం వీటన్నింటికీ తాను దూరమంటూ నిరూపించుకుంటున్నారు. తాను ప్రజలకు మాత్రం సేవకుడినంటూ చూపిస్తున్నారు. జగన్?కు ఉన్న భద్రతా సిబ్బందిలో 5 వంతుతోనే భద్రత కల్పిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రికి 980మందిగా ఉన్న భద్రత నేడు కేవలం 121మందికి చేరింది. సీఎంగా జగన్ కాన్వాయిలో 17 వాహనాలు ఉండగా, జడ్ ప్లస్ భద్రత ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు వాహన శ్రేణి 11వాహనాలకే పరిమితమైంది. ఇతర రాష్ట్రాల్లో పర్యటనలకు వెళ్లినప్పుడు కూడా అవసరమైన కనీస సిబ్బందితో ఆయన భద్రత కొనసాగుతుంది.

## పార్టీ జెండా మోసేది కార్యకర్తలే : చంద్రబాబు

అటానమస్ డ్రోన్‌తో భద్రత పర్యవేక్షణ: ఎక్కువ మంది పోలీసులు, సిబ్బంది ఉంటే ఎక్కువ భద్రత ఇస్తున్నట్లు కాదని టెక్నాలజీ సాయంతో తక్కువ మందితో ప్రణాళికతో వ్యవహరించినా మెరుగైన భద్రతా ఏర్పాట్లు చేయవచ్చని సీఎం నిర్దేశించారు. ఈ మేరకు ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో అత్యాధునిక డ్రోన్‌ను ఏర్పాటు చేశారు. సీఎం నివాసంలో 'అటానమస్ డ్రోన్ల' సాయంతో పరిసరి ప్రాంతాల భద్రత పర్యవేక్షణను చేపట్టారు. ఆ డ్రోన్ తనకు ప్రోగ్రాం ఇచ్చిన విధంగా ప్రతి రెండు గంటలకు ఒక సారి పరిసర ప్రాంతాల్లో ఎగిరి వీడియో షుట్ చేస్తుంది.సాధారణ పరిస్థితుల కంటే భిన్నంగా మూమెంట్ కనిపించినా, కొత్త వస్తువులు, అనుమానాస్పద వస్తువులు కనిపించినా మానిటరింగ్ టీంకు మెసేజ్ పంపుతుంది. సీఎం నివాసంలో పెట్టిన ఈ డ్రోన్ అటనామస్ విధానంలో ఆటోపైలెట్‌గా ఆయా ప్రాంతాల్లో ఎగురుతుంది. మళ్లీ వచ్చి నిర్దేశించిన డక్?పై ల్యాండ్ అయ్యి తానే ఛార్జింగ్ పెట్టుకుంటుంది. ఈ డ్రోన్ పంపే డాటాను విశ్లేషించడం ద్వారా ఇంటి పరిసర ప్రాంతాల్లో సెక్యూరిటీని అధికారులు పర్యవేక్షిస్తున్నారు.బందోబస్తు హడావుడి తగ్గించాలి: అటానమస్ డ్రోన్ ద్వారా తక్కువ సమయం, సిబ్బందితో ఎక్కువ పని జరుగుతుంది. నాణ్యతా పెరుగుతుంది. ప్రైవేటు కార్యక్రమాలకు సీఎం వెళ్తున్న సందర్భంలో అక్కడి వారికి ఇబ్బంది లేకుండా పరిమిత సిబ్బందిని పెట్టాలని కూడా అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇలాంటి ప్రాంతాల్లో బందోబస్తు హడావుడి తగ్గించాలని సీఎం గట్టిగా సూచించారు. ఇలా ప్రతి విషయంలో ముఖ్యమంత్రి నుంచి స్పష్టమైన ఆదేశాలు ఉండడంతో చాలా వరకు సీఎం పర్యటన సందర్భంగా ఆంక్షల సమస్య తలెత్తడం లేదు. వీటిని మరింత సరళీకృతం చేయాలని అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రజలను, పార్టీ కార్యకర్తలను తనకు దూరం చేసేలా బందోబస్తు ఉండరాదని ఇప్పటికే సీఎం స్పష్టం చేశారు. అన్ని జిల్లాల అధికారులు ఈ ఆదేశాలు పాటించాలని ప్రభుత్వం తేల్చిచెప్పింది. సీఎం ఆదేశాలతో అధికారులు భద్రతలో సమూల మార్పులు చేశారు.



# సీఎంఆర్ ధాన్యం అక్రమ రవాణా

## విలువ రూ.20 కోట్లు పైమాటే

**టి మీడియా, డిసెంబర్ 22 , మహబూబ్‌నగర్:**

ప్రభుత్వం నుంచి పొందిన సీఎంఆర్ ధాన్యాన్ని గుట్టల మధ్య దాచి దర్జాగా ఇతర ప్రాంతాలకు తరలిస్తూ ఓ మిల్లు యజమాని పట్టుబడిన ఘటన మహబూబ్‌నగర్ జిల్లా కొత్తకోట మండలంలోని మిరాసిపల్లి శివారులో చోటుచేసుకుంది. కొత్తకోట మండలంలోని మిరాసిపల్లి శివారులోని ఇషాన్ ట్రేడర్స్ బియ్యం మిల్లుకు 2022-2023 సంవత్సరానికి సంబంధించిన వానాకాలం, యాసంగి సీజన్లకు 4.72 లక్షల బస్తాల సీఎంఆర్ ధాన్యాన్ని పౌర సరఫరాల శాఖ నుంచి కేటాయించారు. మిల్లు యాజమాన్యం పేరుకే కొంత ధాన్యం మర ఆడించి ప్రభుత్వానికి పంపించింది. అయితే మిల్లు వద్ద 2,52,162 బస్తాలు ఉండాల్సింది ఉండగా, కేవలం 18,375 ధాన్యం బస్తాలు మాత్రమే ఉన్నాయి.కొరవడిన అధికారుల పర్యవేక్షణ : ప్రభుత్వం మిల్లులకు కేటాయించిన తర్వాత ఆ ధాన్యాన్ని మిల్లు వద్ద లేదా గోదాముల్లో మాత్రమే భద్రపరుచుకోవాలి. ఇషాన్ ట్రేడర్స్ యజమాని మాత్రం అడవిలో గుట్టలో మధ్యలో నిల్వ చేసి, వాటిపై టార్పాలిన్ కవర్లు కప్పి ఉంచారు. రూ.కోట్ల విలువ గల సీఎంఆర్ ధాన్యాన్ని మిల్లుకు కేటాయించిన తర్వాత అధికారులు ఎప్పుడూ పర్యవేక్షణ చేయడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గుట్టల మధ్య దాచిన ధాన్యాన్ని వాహనాల్లో అక్రమంగా తరలిస్తున్నట్లు అందిన సమాచారంలో ఈ నెల 20న అదనపు రెవెన్యూ కలెక్టర్ వెంకటేశ్వర్లు పౌర సరఫరాల శాఖ అధికారి కాశీ విశ్వనాథంతో కలిసి పరిశీలించారు. ఈ విషయంపై పూర్తి వివరాలను సేకరించాలని కొత్తకోట తహసీల్దార్ వెంకటేశ్వర్లు ఆదేశించారు.

### రూ.11.50 లక్షల 'రైతు బీమా' డబ్బులు స్వాహా

శనివారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ నందకిశోర్, ఆర్ఐలు వాసు, రాములుతో కలిసి మిల్లుతో పాటు ధాన్యం నిల్వ చేసిన గుట్ట వద్దకు వెళ్లగా అప్పటికే అక్కడ ధాన్యాన్ని తరలించేందుకు సిద్ధంగా ఉన్న వాహనాలను గుర్తించారు. కొత్తకోట పోలీసులకు అప్పగించారు. దీనిపై ఉన్నతాధికారులకు నివేదిక ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అక్రమంగా తరలించిన ధాన్యం విలువ రూ.20 కోట్లకు పైగా ఉంటుందని అధికారులు అంచనా వేశారు.గుట్టల మధ్య నిల్వ చేసి అక్రమంగా తరలిస్తుండగా సమాచారం మేరకు పట్టుకున్నాం. పూర్తి వివరాలు రెవెన్యూ సిబ్బంది సేకరించారు. ఈ ధాన్యమంతా ప్రభుత్వం నుంచి కేటాయించిందే. ధాన్యం అక్రమంగా తరలించిన మిల్లు యజమాని మధుసూదన్‌రెడ్డిపై దొంగతనం కేసు నమోదు చేయించాం. రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం ఆస్తులు జప్తు చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటాం.' అని వనపర్తి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు.

# మోదీకి కువైట్ అత్యున్నత పురస్కారం


## ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంపై ఫోకస్

**టీ మీడియా, డిసెంబర్ 22, ఢిల్లీ :**

కువైట్ పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారం 'ది ఆర్డర్ ఆఫ్ ముబారక్ ద గ్రేట్' అందుకున్నారు. కువైట్ రాజు షేక్ మేషాల్ అల్-అహ్మద్ అల్-జబేర్ అల్-సబా ఈ అవార్డు అందజేశారు. అనంతరం రెండు దేశాల మధ్య సంబధాలు బలోపేతం చేసేలా ఇరువురు ద్వైపాక్షిక చర్చలు జరిపారు.ఇరుదేశాల మధ్య సంబంధాల బలోపేతంతోపాటు ఫార్మా, ఐటీ, ఫిన్‌టెక్, సెక్యూరిటీ. ఇంధనరం వంటి కీలక రంగాల్లో సహకారంపై చర్చించినట్లు ప్రధాని మోదీ ఎక్స్?లో పోస్ట్ చేశారు. ' ఇది అద్భుతమైన భేటీ. ఇరుదేశాల మధ్య సంబంధాలు మరింత బలపడటానికి తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి సారించాం. ఇరుదేశాల మధ్య సాధారణ భాగస్వామ్యాన్ని వ్యూహాత్మక స్థాయికి తీసుకెళ్లాం.' అని మోదీ వెల్లడించారు.ఆ తర్వాత కువైట్ యువరాజు షేక్ సబా అల్-ఖలీద్ అల్-సబాతోనూ ప్రధాని మోదీ భేటీ అయ్యారు. రక్షణ, వాణిజ్యం సహా కీలకరంగాల్లో ఇరుదేశాల మధ్య సంబంధాల బలోపేతంపై చర్చలు జరిపారు. భారత్‌కు చెందిన అగ్రశ్రేణి వ్యాపార భాగస్వాముల్లో కువైట్ ఒకటి కాగా, 2023-24 ఆర్థిక సంవత్సరాలో ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 10.47 బిలియన్ డాలర్లకు చేరింది.అంతకుముందు ప్రధాని మోదీ కువైట్ రాజప్రసాదం వద్ద అధికారిక స్వాగతంతోపాటు



గార్డ్ ఆఫ్ హానర్ అందుకున్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా శనివారం కువైట్ చేరుకున్న ప్రధాని మోదీ మొదటిరోజు ప్రవాస భారతీయులు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రసంగించారు. అనంతరం భారతీయ కార్మికుల శిబిరాన్ని సందర్శించి, వారితో కొంచెం సేపు ముచ్చటించారు. గత 43 ఏళ్లలో భారత ప్రధాని కువైట్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. ప్రధాని మోదీకి లభించిన 20వ అంతర్జాతీయ పురస్కారం ఇది. స్నేహానికి చిహ్నంగా దేశాధినేతలకు, రాజకుటుంబ సభ్యులకు కువైట్ ఈ పురస్కారం అందజేస్తుంది. గతంలో అమెరికా మాజీ అధ్యక్షులు బిల్ క్లింటన్, జార్జ్ బుష్ తదితరులు దీన్ని అందుకున్నారు.



# అల్లు అర్జున్ సినీ హీరో కావొచ్చు, కానీ

మిగతా 4లో..

# మధ్యాహ్నానికే ఖాళీ

- శ్రీవాణి దర్శన టికెట్లకు భారీ డిమాండ్

**టి మీడియా, డిసెంబర్ 22 , తిరుమల:**

శ్రీవాణి ట్రస్టు దర్శన టికెట్లకు రోజురోజుకు ఆదరణ పెరుగుతోంది. రోజు తిరుమల గోకులం కార్యాలయంలో 800 కోటా టికెట్లను టీటీడీ జారీచేస్తుండటంతో భారీగా క్యూలైన్ పెరుగుతోంది. 10 రోజులుగా మధ్యాహ్నం ఒంటి గంటకే శ్రీవాణి ట్రస్టు టికెట్ల జారీ ప్రక్రియ పూర్తవుతోంది. రూ.10,500కు శ్రీవాణి ట్రస్టు దర్శన టికెట్లను టీటీడీ జారీ చేస్తోంది. సాధారణంగా ఉదయం ఎనిమిదన్నరకు కౌంటరులో టికెట్ల జారీని మొదలు పెడతారు. వీటి కోసం ఉదయం 6 గంటల నుంచే భక్తులు క్యూలైన్ వద్దకు చేరుకుని పడిగాపులు కాస్తుంటారు. అయితే శ్రీవాణి టికెట్లు కావాల్సిన భక్తులు కుటుంబంలోని ప్రతి ఒక్కరూ కౌంటరులోకి వెళ్లి టికెట్లు పొందాల్సి ఉంది. క్యూలైన్లలోకి చంటి పిల్లలను సైతం తీసుకొని వెళ్లాల్సి రావడంతో ఇబ్బంది పడుతున్నారు. శ్రీవాణి ట్రస్టు దర్శన టికెట్లకు విపరీతంగా ఆదరణ పెరిగి ఒంటి గంట తర్వాత టికెట్లు లేకపోవడంతో భక్తులు నిరాశతో వెనుతిరుగుతున్నారు.తిరుమల విజన్-2047 పై సమీక్ష.. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రక్షాళనలో భాగంగా ఆరు నెలల్లో పది శాతం మాత్రమే చేశామని టీటీడీ ఈవో శ్యామల రావు వెల్లడించారు. ప్రక్షాళనలో భాగంగా స్వర్ణాంధ్ర విజన్- 2047లో అనుగుణంగా తిరుమల విజన్-2047తో టీటీడీ చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఈవో శ్యామలరావు అదనపు ఈవో వెంకయ్య చౌదరితో కలిసి స్థానిక అన్నమయ్య భవనంలో మీడియా సమావేశం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం చంద్రబాబు నాయుడు సామాన్య భక్తులకు పెద్ద పీట వేయాలని ఆదేశించారని, దానికి అనుగుణంగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. తాను ఈవోగా బాధ్యతలు చేపట్టిన తర్వాత లడ్డూ ప్రసాదంలో నెయ్యి నాణ్యతను గుర్తించానన్నారు. ప్రస్తుతం స్వామివారికి సమర్పించే ప్రసాదాలు, లడ్డూ ప్రసాదంకు వినియోగించే నెయ్యి స్వచ్ఛమైన ఆవు నెయ్యినన్నారు.

### రూ.70 వేలు వసూలు చేసి రూ.300 దర్శనం

వెంకమాంబ అన్న వితరణ కేంద్రంలో భక్తులకు స్వీకరించే భోజనాల్లో నాణ్యత పెంచామని ఈవో శ్యామలరావు తెలిపారు. అలాగే శ్రీవారి దర్శనానికి క్యూలైన్లలో భక్తులు వేచి ఉండే సమయం తగ్గించామని, పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపామని వెల్లడించారు. శ్రీవారి



సాలకట్ల బ్రహ్మోత్సవాలు, శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించామన్నారు. తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే ప్రతి భక్తుడికి యాత్ర ఒక మంచి అనుభూతిని ఇచ్చేలా మంచి కార్యక్రమాలు చేస్తామన్నారు. తిరుమలలో ఆధ్యాత్మికతను, పవిత్రతను కాపాడమే తమ లక్ష్యమని వెల్లడించారు.

దాతలు నిర్మించిన అతిథి గృహాలు 47 ఉండగా వాటిలో 20 గృహాలకు ఆధ్యాత్మికంగా పేర్లు మార్చాలని ఈవో శ్యామలరావు తెలిపారు. అలిపిరి నడక మార్గంలో సౌకర్యాలు, తిరుమలలో పార్కింగ్ సౌకర్యం పెంచాలన్నారు. టీటీడీలో అన్యమత ఉద్యోగుల బదలీపై న్యాయపరంగా వెళ్తున్నామని, వారికి స్వచ్ఛందంగా పదవి విరమణ చేసే అవకాశం వెతుకుతున్నామన్నారు. అనధికార దుకాణాల వల్ల భక్తులకు సమస్యలు ఏర్పడుతుందని, త్వరలో అనధికార దుకాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. దేశ వ్యాప్తంగా టీటీడీకి 61 అనుబంధ ఆలయాలు ఉన్నాయని, కన్సల్టెన్సీ ద్వారా ఈ ఆలయాల అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

### వైకుంఠ ద్వార దర్శనం టోకెన్లు జారీ

పద్మావతి అమ్మవారి ఆలయం దగ్గర పార్కింగ్ సమస్యలు ఉన్నాయని శ్యామలరావు వివరించారు. ఆకాశగంగ, పాపవినాశనం తీర్థాలకు భక్తుల తాకిడి పెరిగిందని, ఆ తీర్థాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. గత మూడు ఏళ్లలో టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ విభాగంలో లోటు పాట్లు జరిగాయని ఇకపై ఎటువంటి తప్పులు జరగకుండా ఒక కమిటీని వేస్తున్నామన్నారు. ఆరు నెలలుగా టీటీడీ విజిలెన్స్ అధికారులు బాగా పని చేస్తున్నారని తెలిపారు. కొంతమంది దళారులు స్వామివారి దర్శన టికెట్ల పేరుతో భక్తులను మోసం చేస్తున్నారని అలాంచి వారిపై చర్యలు తీసుకుంటామని టీటీడీ ఈవో శ్యామలరావు వెల్లడించారు.

# అయ్యప్ప ఆభరణాల ఊరేగింపు తంకా అంకి

- డిసెంబరు 25నాటికి అయ్యప్ప సన్నిధానానికి చేరిక

**టి మీడియా, డిసెంబర్ 22 , శబరిమల :**

అయ్యప్ప మండల పూజ కోసం 'తంకా అంకి' (బంగారు ఆభరణాలు) తీసుకెళ్లే ఉత్సవ ఊరేగింపు ఆదివారం పతనంతిట్టలోని అరన్ములలోని పార్థసారథి ఆలయం నుంచి బయలుదేరింది. ఈ నెల 25వ తేదీ(బుధవారం) వరకు ఈ తంకా అంకి ఊరేగింపు కొనసాగుతుంది. అదే రోజు సాయంత్రం అయ్యప్ప స్వామికి బంగారు ఆభరణాలు అలంకరించి, ఆ తర్వాత దీపారాధన చేస్తారు. దీంతో తంకా అంకి కార్యక్రమం ముగుస్తుంది.

### మార్మోగిన అయ్యప్ప నామం

పార్థసారథి ఆలయంలో ఆదివారం ఉదయం 5 నుంచి 7 గంటల మధ్య తంకా అంకిని దర్శించుకోవడానికి భక్తులకు అవకాశం కల్పించారు. అనంతరం 7 గంటల సమయంలో తంకా అంకి ఊరేగింపు ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో భారీగా భక్తులు, ట్రావెన్ కోర్ దేవస్వమ్ బోర్డు (టీడీబీ) అధికారులు పాల్గొన్నారు. 'స్వామియే శరణం అయ్యప్ప' అంటూ మంత్రాన్ని పఠించారు. ఈ కార్యక్రమంలో టీడీబీ అధ్యక్షుడు పీఎస్ ప్రశాంత్ కూడా పాల్గొన్నారు.

### 'బుధవారం నాటికి అయ్యప్ప సన్నిధానానికి చేరిక'

"ఆదివారం ఉదయం పార్థసారథి ఆలయం నుంచి తంకా అంకి ఊరేగింపు ప్రారంభమైంది. మార్గంలో 74 ఆలయాల దగ్గర ఈ ఊరేగింపు ఆగుతుంది. డిసెంబర్ 25 నాటికి శబరిమల అయ్యప్ప సన్నిధానానికి చేరుకుంటుంది. ఈ ఉత్సవ ఊరేగింపు పంబాకు చేరుకోగానే దేవస్వమ్ మంత్రి వీఎన్ వాసవన్ స్వాగతం పలుకుతారు." అని టీడీబీ



అధ్యక్షుడు పీఎస్ ప్రశాంత్ తెలిపారు.

### ట్రావెన్ కోర్ దేవస్థానం ఇచ్చిన ఆభరణాలు

శబరిమలలో నిర్వహించే మండల పూజ కోసం ఉపయోగించే 'తంకా అంకి' ఊరేగింపు అయ్యప్ప భక్తులకు చాలా ముఖ్యమైనది. శబరిమల పుణ్యక్షేత్రంలో కొలువైన అయ్యప్ప విగ్రహానికి అలంకరించే పవిత్ర బంగారు ఆభరణాలే తంకా అంకి. 1970వ దశకంలో 453 సవర్ల బరువున్న బంగారు ఆభరణాలను ట్రావెన్ కోర్ సంస్థానం అయ్యప్పకు సమర్పించింది.

### ఉరేగింపుగా అయ్యప్ప ఆలయానికి

అయ్యప్పకు సమర్పించే బంగారు ఆభరణాలను అరన్ముల పార్థసారథి ఆలయంలో భద్రపరుస్తారు. మండలం, మకరవిళక్కు సమయంలో శబరిమల అయ్యప్ప సన్నిధానానికి ఊరేగింపుగా తీసుకెళ్తారు. డిసెంబరు 22న ప్రారంభమైన తంకా అంకి ఉత్సవ ఊరేగింపు డిసెంబరు 25తో ముగుస్తుంది. అదే రోజు సాయంత్రం హారతికి ముందు అయ్యప్పకు బంగారు అభరణాలను అలంకరిస్తారు. ఆ తర్వాత డిసెంబరు 26 మండల పూజ జరుగుతుంది.



## రామోజీ ఫిల్మ్ సిటీని సందర్శించిన విద్యార్థులు

**టీ మీడియా, డిసెంబర్ 22,వనపర్తి బ్యూరో :**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యాపర్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు విహార యాత్రలో భాగంగా రామోజీ ఫిల్మ్ సిటీని సందర్శించారు. భాహుభలి సినిమా సెట్టింగ్‌లు, రకరకాల పక్షులు, జలపాతాలు, పార్కులు, రకరకాల మొక్కలు,స్కూల్ కు చెందిన 60 మంది విద్యార్థులు ఫిల్మ్ సిటీలో ఎంజాయ్ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పలుస శంకర్ గౌడ్ మాట్లాడారు క్లాస్ రూమ్ లో పాఠాలే కాకుండ క్షేత్ర పర్యటన కుడా అవసరం అన్నారు. ఫీల్డ్ ట్రిప్ వల్ల చదువు కోవాలని ఆసక్తి, పాఠశాలకు రెగ్యులర్ గా వస్తారు అన్నారు. విద్యార్థుల మొత్తం 60 ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, మొహినొద్దీన్, ఈశ్వర్ రెడ్డి, శ్రీధర్, ఇందిరమ్మ, రమేష్, ఆంజనేయులు, కవిత, శివాని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అమిత్ షాను మంత్రి పదవి నుండి భర్తరఫ్ చేయాలి

- జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్

**టీ మీడియా, డిసెంబర్ 22, వనపర్తి బ్యూరో:**

నిండు పార్లమెంట్ నిండు సభలో డాక్టర్ అంబేద్కర్ ను అవమానించిన అమిత్ షాను కేంద్రమంత్రి పదవి నుండి భర్తరఫ్ చేయాలి అని రాజేంద్రప్రసాద్ యాదవ్ తెలిపారు.అదివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్ ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.రాజేంద్రప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ నాడు 30 కోట్ల ప్రజలు ఉన్న, నేడు 140 కోట్ల ప్రజలు ఉన్న దేశానికీ మార్గదర్శకంగా రాజ్యాంగంను రచించిన డాక్టర్ అంబేద్కర్ ను నిండు పార్లమెంట్ సభలో అవమానించి మాట్లాడిన అమిత్ షాను కేంద్రమంత్రి పదవి నుండి భర్తరఫ్ చేయాలి అని డిమాండ్ చేయడం జరిగింది. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ఒక్కటే అని, ఇప్పటి వరకు ఏ బిఆర్ఎస్ నాయకులు ఈ అంశం పైన ఖండించ లేదు అని తప్పు బట్టారు.పీసీసీ పిలుపు మేరకు సోమవారం అన్ని మండల పార్టీ , పట్టణ పార్టీ అధ్యక్షులు, మార్కెట్ చైర్మన్లు, మున్సిపల్




చైర్మన్ లు, వారి కార్యవర్గం, ప్రజాప్రతినిధులు వారి కేంద్రంలో ఈ అంశంపైన ప్రెస్ మీట్ పెట్టి, మంగళవారం 24వ తేదీన ఉదయం 10:00 గంటలకు చేరుకొని అంబేద్కర్ చౌరస్తలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ర్యాలీగా వెళ్లి కలెక్టర్ ద్వారా రాష్ట్రపతి పేరు మీద మెమోరాండం ఇవ్వాలి అని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ,సమద్, సీనియర్ నాయకులు కోళ్ల వెంకటేష్,రాగి వేణు, , సేవాదళ్ అధ్యక్షులు జానకిరాములు, పాన్ గల్ మండల అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, అసెంబ్లీ సోషల్ మీడియా కో కోఆర్డినేటర్ గడ్డం వినోద్, కాంగ్రెస్ నాయకులు నందిమల్ల సందీప్, వెంకట్, రుక్కానాపల్లి నరేష్, నవీన్ పాల్గొన్నారు.



## సెమీ క్రిస్మస్ వెడుకలు

**టీ మీడియా, డిసెంబర్ 22, వనపర్తి బ్యూరో :**

వనపర్తి పట్టణ కేంద్రంలోని మారెమ్మ కుంట హెబ్రోన్ చర్చి నందు ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం సెమీ క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడం జరిగింది. అనంతరం కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు, వనపర్తి జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా అధ్యక్షుడు విశ్వం బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి గద్వాల. ఆంజనేయులు మాట్లాడుతూ క్రీస్తు చూపిన ప్రేమ మార్గం నందు ప్రతి ఒక్కరూ నడవాలని కుల,మత, వర్గ, బేధాలు లేకుండా భిన్నత్వంలో ఏకత్వం చాటే సంప్రదాయం మన దేశ ప్రజలదని అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అధ్యక్షుడు విశ్వం బాబు జిల్లా, ప్రధాన కార్యదర్శి గద్వాల ఆంజనేయులు ,జిల్లా ప్రచార కార్యదర్శి విగ్నేశ్వర చారి, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గొర్ల శైలన్ కుమార్ , కెశపోగు సామెల్ పాల్గొని క్రైస్తవ సోదరులకు సెమీ క్రిస్మస్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

## వార్డులో సీసీ రోడ్లు డ్రైనేజిలు నిర్మాణం

**టీ మీడియా, డిసెంబర్ ,22, వనపర్తి బ్యూరో :**



వనపర్తి పట్టణంలో 15వ వార్డ్ మారెమ్మ కుంట దగ్గర 2 కోట్ల రూపాయలతో టీయుఎఫ్ఐడిసి నిధులు నుండి మంజూరు లో భాగంగా 15 లక్షలతో సిసి రోడ్లు డ్రైనేజీల నిర్మాణం ప్రారంభఐనవి 15 వార్డు మున్సిపల్ కౌన్సిలర్ బండారు కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్లు ప్రశాంత్ గౌడ్, మెగనాత్ గౌడ్ 15 వార్డ్ అధ్యక్షుడు అభిషేక్, ముంత మన్యం, ఇల్లాజ్, బండారు భరత్, కుమార్ , వార్డు ప్రజలు మహిళలు పాల్గొన్నారని బండారు కృష్ణ తెలిపారు.

## మున్సిపాలిటీగా అశ్వరావుపేట

- ప్రభుత్వానికి నా కృతజ్ఞతలు

**టీ మీడియా, డిసెంబర్ 22, అశ్వరావుపేట.**



మున్సిపాలిటీగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి నా కృతజ్ఞతలు అని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దిశా కమిటీ సభ్యురాలు యేసు మణి తెలిపారు. ఈ మున్సిపాలిటీ ఏర్పడటం కొరకు అశ్వరావుపేట, పేరాయి గూడెం, గుర్రాల చెరువు, పంచాయతీ పెద్దలు, శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఎంతగానో కృషి చేశారు ఈరోజు ఈ మున్సిపాలిటీ ఏర్పడింది.అని అంటే దానికి కారణం జారే ఆదినారాయణ అని ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. కానీ ఈ విషయం జీర్ణించుకోలేని టిఆర్ఎస్ నాయకులు కొంతమంది కేటీఆర్ దీనిని చే చారని ప్రగల్బాలు పలుకుతున్నారు. 10 సంవత్సరాలు కాలం పాటు చేయలేని అసమర్ధులు మీరు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే అశ్వరావుపేట అభివృద్ధికి నాంది పలికింది. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పనులన్నీ టిఆర్ఎస్ చేసిందని చెప్పుకోవడం వాళ్లకి అలవాటు మొదటి నుంచి కూడా టిఆర్ఎస్ వాళ్లది ఒకటే పందా తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ అయితే కాదు మా టిఆర్ఎస్ మా కేసీఆర్ తెలంగాణ తెచ్చారని చెప్పుకుంటూ పబ్బం గడుపుకుంటున్నారు ఇది మీకు అలవాటే అని హెచ్చరించారు.

## మినహాయింపు లేకుండా రుణమాఫీ పూర్తి చేయాలి

- నేడు కలెక్టరేట్ ఎదుట రైతులు ధర్నా జయప్రదం చేయండి
- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి-బొంతు రాంబాబు

**టీ మీడియా, డిసెంబర్ 22,వైరా:-**



ఏలాంటి మినహాయింపు లేకుండా రెండు లక్షల రూపాయలు రుణమాఫీ పూర్తి చేయాలి అని, కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నూతన వ్యవసాయ మార్కెట్ విధాన ఎ ్ ( త ్ ం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో డిసెంబర్ 23 సోమవారం ఉదయం 10 గంటలకు ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద రైతులు ధర్నా జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు కోరారు. ఆదివారం రైతు సంఘం ఆధ్వర్యంలో రుణమాఫీ కోసం రైతు ధర్నా జయప్రదం కోరుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం వైరా మండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రైతు రుణమాఫీ ఖమ్మం జిల్లా లో లక్ష మంది రైతులకు పైగా పూర్తి కాలేదు అని అన్నారు. మూడు విడతలుగా జరిగిన రుణమాఫీ తర్వాత 31 రకాల టెక్నికల్ సమస్యలు తో రుణమాఫీ కాలేదు అని ప్రకటించిన ప్రభుత్వం కేవలం రేషన్ కార్డు లేని రైతు కుటుంబం నిర్ధారణ చేసి వారికి మాత్రమే నాలుగో విడత రుణమాఫీ జాబితాలో పేర్ల విడుదల చేశారు అని ఇతర సమస్యలు పరిష్కారం చేయకుండా రుణమాఫీ పూర్తి చేయడం సాధ్యం కాదని అన్నారు, ఖమ్మం జిల్లా లో ఏలాంటి మినహాయింపు లేకుండా సోమవారం ఉదయం 10 గంటలకు ఖమ్మం కలెక్టరేట్ ఎదుట రైతులు ధర్నా లో రైతులు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు బాణాల శ్రీనివాసరావు, కౌలు రైతుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు యనమద్ది రామకృష్ణ, సిఐటియు జిల్లా నాయకులు తోట నాగేశ్వరరావు, శ్రీనివాస్, రాజేంద్ర, రాజేష్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతలకు 3 వేల పెన్షన్

### పీఎం కిసాన్ మాన్ ధన్ యోజన స్కీమ్

**టి మీడియా, డిసెంబర్ 22 , ఢిల్లీ :**




రైతుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు పథకాలు అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే.. ఈ స్కీమ్స్ రైతులు వ్యవసాయం చేస్తున్నంత కాలం మాత్రమే సహకారం అందిస్తాయి. మరి, అన్నదాతలు వృద్ధాప్యంలోకి అడుగుపెడితే..? వ్యవసాయం చేయలేకపోతే ఎలా? అనే ప్రశ్నకు సమాధానంగా.. కేంద్ర ప్రభుత్వం.. "ప్రధానమంత్రి కిసాన్ మాన్‌ధన్ యోజనపథకాన్ని ప్రవేశ పెట్టింది. ఇంతకీ.. పీఎం కిసాన్ మాన్ ధన్ యోజన అంటే ఏంటి? ఎవరెవరు అర్హులు? ఎలాంటి పత్రాలు కావాలి? అనే వివరాలు ఈ స్టోరీలో తెలుసుకుందాం.పీఎం మాన్‌ధన్ యోజన అంటే.. చిన్న, సన్నకారు రైతుల కోసం రూపొందించిన పథకం. 60 సంవత్సరాలు నిండిన అన్నదాతలకు ఈ పథకం ద్వారా ప్రతినెలా రూ.3 వేల చొప్పున పెన్షన్?? అందుతుంది. సర్కారు ఉద్యోగుల తరహాలో రైతులకు పింఛను ప్రయోజనాలను అందించడమే ఈ పథకం లక్ష్యం.

### ఈ పథకానికి అర్హులెవరంటే:

18 నుంచి 40 ఏళ్ల మధ్య వయసున్న రైతులు అర్హులు.రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల భూ రికార్డుల్లో పేరు ఉండి, వరకు సాగు చేసేందుకు 2 హెక్టార్లకన్నా తక్కువ భూమిని కలిగి ఉండాలి.

వీరు అర్హులు కాదు : ఈపీఎఫ్‌వో పరిధిలో ఉన్నవారు, నేషనల్ పెన్షన్ స్కీమ్ , ఈఎస్ఐ స్కీమ్, ఏవైనా ఇతర చట్టబద్ధమైన సామాజిక భద్రత పథకాల పరిధిలో ఉన్నవారు, సర్కారు ఉద్యోగులు, జాతీయ పెన్షన్ పథకాన్ని ఎంచుకున్న రైతులు, మంచి ఆర్థిక స్థితి కలిగిన వారు ఈ పింఛన్ పొందడానికి అనర్హులు.

### దరఖాస్తుకు కావాల్సిన పత్రాలు..

రైతు పాస్ పోర్ట్ ఫొటో,ఆదాయ రుజువు,నివాస ధ్రువీకరణ,వయసు నిర్ధారణసాగు భూమి వివరాలు,బ్యాంక్ పాస్ బుక్.



## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం

- ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి

**టీ మీడియా, డిసెంబర్ 22,వనపర్తి బ్యూరో :**

గోపాల్ పేట మండలం తాడిపర్తి గ్రామానికి చెందిన తోకలా పద్మమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు క్రమశిక్షణ కమిటీ చైర్మన్ ఏఐసీసీ కార్యదర్శి జిల్లెల చిన్నారెడ్డి , ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ జిల్లెల ఆదిత్య రెడ్డి 5000 రూపాయలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతల చెన్నయ్య, రాచాల నిరంజన్ గౌడ్ సీనియర్ నాయకులు పాల్గొనడం జరిగింది.




## ఖమ్మం అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య 50 ఏండ్ల స్వర్ణోత్సవ సభలను జయప్రదం చేయండి

**టీ మీడియా, డిసెంబర్ 22, ఖమ్మం రూరల్**

అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఏర్పడి50 ఏండ్లు అవుతున్న సందర్భంగా ఖమ్మం జిల్లా వైరా పట్టణంలో డిసెంబర్ 31వ తేదీన ఘనంగా నిర్వహిస్తున్నామని ఆ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ముత్యాలరావు, ఖమ్మం జిల్లా అధ్యక్షులు యోగానందం, కార్యదర్శి కార్యదర్శి గడ్డం లక్ష్మణ్ శనివారం తెలిపారు. డిసెంబర్ 21వ తేదీన ఖమ్మంలో రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి సమావేశం ఆరెంపల వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గడ్డం లక్ష్మణ్, యోగానందం ముత్యాలరావు హాజరై ప్రసంగిస్తూ, వైరా పట్నంలో భారీగా కళాకారులతో ప్రదర్శన నిర్వహిస్తామని, అనంతరం గాంధీ సెంటర్లో, పాత బస్టాండ్ సెంటర్ లో కళాకారులతో ధూమ్ ధామ్ కార్యక్రమం నిర్వహిస్తామని వారు తెలిపారు. 1975లో అత్యవసర పరిస్థితి కాలంలో, హైదరాబాదులో ఉస్మానియా యూనివర్సిటీలో పిడిఎస్యు నిర్మాత, ఇంజనీరింగ్ విద్యార్థి అమరుడు జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, కానూరి వెంకటేశ్వరరావు, లలిత, గీత, అంబిక నాయకత్వంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఆవిర్భవించిందని, నాటినుండి నేటి వరకు వేలాదిమంది కళాకారులు ఆ సంఘంలో పనిచేశారని, 50 సంవత్సరాల కాలంలో అనేక రుగ్మతల పైన కళారూపాలు రూపొందించి, సాంస్కృతిక పోరాటాలు నిర్వహించిందని వారు తెలిపారు. ఎందరో కళాకారులు అమరులైనారని వారు తెలిపారు. కల కల కోసం కాదు కల ప్రజల కోసమని కత్తి కలం పట్టి శ్రీకాకుళం ఉద్యమంలో సుబ్బారావు పాణిగ్రహి, చినబాబు, గోదావరి లోయ రైతాంగ పోరాటంలో అరుణోదయ రామారావులాంటి కళాకారులు తమ జీవితాలను ప్రజల కోసం అంకితం చేసి, పోరాడారని వారి ఆశయ బాటలో నేటి కళాకారులు పయనించాలని సమాజ మార్పు కోసం కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. కనుక, వైరాలో జరుగుతున్న అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య 50 ఏళ్ల స్వర్ణోత్సవ సభలకు ఆర్థికంగా హార్దికంగా సహకరించి జయప్రదానికి తోడ్పడాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కత్తుల మల్లయ్య,మహంకాళి వెంకన్న,కొట్టె సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# చదరంగంలో చంద్రబాబు మనవడు ప్రపంచ రికార్డు

- అధికారిక ధృవీకరణ అందుకున్న దేవాన్ష్
- హర్షం వ్యక్తం చేసిన నారా కుటుంబం

**టి మీడియా, డిసెంబర్ 22 ,హైదరాబాద్ బ్యూరో :**



ముఖ్యమంత్రి చంద్రబాబు మనవడు, మంత్రి నారా లోకేష్ తనయుడు దేవాన్ష్ చదరంగం లో ప్రపంచ రికార్డ్ సృష్టించారు. వేగంగా పావులు కదప డంలో నారా దేవాన్ష్ ప్రపంచ రికార్డు నెలకొల్పారు. 9 ఏళ్ల నారా దేవాన్ష్ "వేగవంతమైన చెక్‌మేట్ సాల్వర్ - 175 పజిల్స్" ప్రపంచ రికార్డు కైవసం చేసుకున్నారు. ప్రతిష్టాత్మకమైన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లండన్ నుంచి అధికారిక ధృవీకరణను దేవాన్ష్ అందు కున్నారు. దేవాన్ష్ ఘనత పట్ల నారా కుటుంబం హర్షం వ్యక్తం చేస్తోంది.

### పుట్టినరోజు సందర్భంగా భారీ విరాళం

చెక్‌మేట్ మారథాన్" పేరుతో ప్రపంచ రికార్డు: వ్యూహాత్మకమైన ఆటతీరు, థ్రిల్లింగ్ ప్రదర్శనతో యువ చెస్ ప్రాడిజీ నారా దేవాన్ష్ "చెక్‌మేట్ మారథాన్" పేరుతో ప్రపంచ రికార్డును నెలకొల్పాడు. ఈ రికార్డ్‌లో దేవాన్ష్ క్రమక్రమంగా సవాలు చేసే చెక్‌మేట్ పజిల్ల క్రమాన్ని పరిష్కరించాడు. ప్రసిద్ధ చెస్ సంకలనం నుంచి ఎంపిక చేసిన 5334 సమస్యలు, కలయికల ద్వారా ఈ పోటీని రూపొందించారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం, కోచ్ మార్గదర్శకత్వంతో దేవాన్ష్ ఈ రికార్డును సాధించగలిగాడు. ఇటీవల దేవాన్ష్ మరో రెండు ప్రపంచ రికార్డులను కూడా సాధించాడు. అతను 7 డిస్క్ టవర్ ఆఫ్ హనోయిని కేవలం 1నిమిషం 43సెకన్లలో పూర్తి చేసాడు. 9 చెస్ బోర్డ్‌లను కేవలం 5 నిమిషాల్లో అమర్చాడు. మొత్తం 32 ముక్కలను వేగవంతంగా సరైన స్థానాల్లో ఉంచాడు. దేవాన్ష్ ప్రపంచ రికార్డు ప్రయత్నాలను న్యాయనిర్ణేతలు, లండన్‌లోని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. పట్టుదల, కృషి ద్వారా తమ కలలను సాధించవచ్చని దేవాన్ష్ నిరూపించాడు. ఇది భారతీయ పిల్లల అపారమైన ప్రతిభకు, వారిలో దాగివున్న అత్యుత్తమ నైపుణ్యాలకు మచ్చుతునక. సరైన ఎక్స్‌పోజర్, మార్గదర్శకత్వంతో పిల్లలు ఉన్నతస్థానానికి చేరుతారనడానికి దేవాన్ష్ నిదర్శనమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.


### హర్షం వ్యక్తం చేసిన లోకేశ్

లేజర్ షార్ప్ ఫోకస్‌తో శిక్షణ పొందడం తాను ప్రత్యక్షంగా చూశానని తండ్రి, రాష్ట్ర మంత్రి లోకేష్ ఈ ఘనత పట్ల హర్షం వ్యక్తం చేశారు. దేవాన్ష్ ఈ క్రీడను ఎంతో ఇష్టంగా స్వీకరించాడని తెలిపారు. అతను గ్లోబల్ అరేనాలో భారతీయ చెస్ క్రీడాకారుల అద్భుతమైన, చారిత్రాత్మక ప్రదర్శనల నుంచి ప్రేరణ పొందాడని వెల్లడించారు. దేవాన్ష్ కు చెస్ పాఠాలు నేర్పిన రాయ్ చెస్ అకాడమీకి లోకేష్ ధన్యవాదాలు తెలిపారు. ఈ ఈవెంట్ కోసం దేవాన్ష్ గత కొన్ని వారాలుగా రోజుకు 5-6 గంటల పాటు శిక్షణ పొందుతున్నాడన్నారు. దేవాన్ష్ సృజనాత్మకంగా చెస్ నేర్చుకునే ఒక డైనమిక్ విద్యార్థి అని ఆయన కోచ్ కె. రాజశేఖర్ రెడ్డి చెప్పారు. 175 సంక్లిష్టమైన పజిల్స్‌ని ఆసక్తిగా పరిష్కరించగలిగిన మానసిక చురుకుదనం దేవాన్ష్ సొంతమని తెలిపారు. అతని చదరంగం ప్రయాణంలో ఇదొక మైలురాయి అని వెల్లడించారు.

# దారి దోపిడి ఛేదించిన పోలీసులు

- అభినందించిన ఐజి, ఎస్పీ
- వివరాలు వెల్లడించిన ఐజి సత్యనారాయణ





**టీ మీడియా, డిసెంబర్ 22, వనపర్తి బ్యూరో :**

రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన నేషనల్ హైవే 44 దారి దోపిడీ సంఘటనను సవాలుగా తీసుకున్న వనపర్తి జిల్లా పోలీసులు రెండు రోజుల్లో ఛేదించి శభాష్ అనిపించు కొన్నారు.పిర్యాదు దారురాలు ఆమె కుటుంబ సభ్యులు ఎనిమిది మందితో కలిసి తేదీ 13వ తేదీన మారుతి ఏరిటీగా కారులో మధ్యాహ్నం తమ గ్రామం నుండి బయలుదేరి, తిరుపతి, అరుణాచలం తీర్థయాత్రలు ముగించుకొని తిరుగు ప్రయాణంలో తేది:18వ తేదీన వేకువజామున రెండు గంటల సమయంలో వస్తు పెబ్బేర్ గ్రామ శివారులోని ఎన్ హెచ్- 44 రోడ్ పై వాహనములు నిలుపు స్థలంలో తమ వాహనాన్ని నిలిపి, నిద్రపోగా ఉదయం 2:50 గంటల సమయంలో గుర్తు తెలియని కొందరు వ్యక్తులు వారి కారుపై రాళ్ళతో దాడిచేసి, అ అద్దాలను పగులగొట్టి, వారిని రక్తగాయాలు అయ్యేలా రాళ్ళతో కొట్టి, భయభ్రాంతులకు గురిచేసి, మహిళల మెడలలోని బంగారు పుస్తెలతాళ్లను, నల్లపూసల గొలుసులను దోపిడీ చేశారు. అంతేకాక కారుకు ఉన్న తాళములు కూడా లాక్కుని పారిపోతుంటే, తాళముల గురించి వారి వెంటపడగా, వారిపై దాడి చెసి అక్కడి నుండి పారిపోయారు. దాడి చేసినవారిలో చెరుకు రవాణా ట్రాక్టర్ల డ్రైవర్లుగా ఉన్న మరో ఇద్దరు ఏమీ ఎరగనట్టు చెరుకు ట్రాక్టర్లను తీసుకొని పారిపోవడం జరిగింది. సమాచారం అందిన వెంటనే జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఘటన స్థలానికి చేరుకుని సంఘటన స్థలాన్ని పరిశీలించి , బాధితులను పరామర్శించి, కేసును ఛేదించడానికి వెంటనే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి. నేరస్తులను పట్టుకోవడానికి వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పర్యవేక్షణలో, డిఎస్పీ వెంకటేశ్వర్ రావు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి, టెక్నికల్ (ఐటి సెల్) టీం, క్లూస్ టీంలతో టెక్నాలజి ఆధారంగా, తేది 21వ తేదీ నాడు నిందితులలో నలుగురిని అదుపులోకి తీసుకొని విచారించగా నిందితులు తాము చేసిన నేరమును ఒప్పుకున్నారు.

**నిందితుల వివరాలు**

బద్రి గజానన్ పింపాలే, టెంభపురి, ఔరంగాబాద్, గంగాపూర్, మహారాష్ట్ర.శ్రీరామ్ శివాజీ షిండే, తండ్రి. శివాజీ షిండే, సచిన్ సనతోష్ షిండే, సయ్యద్ ఫిరోజ్ సంతోష్ పాండురంగ్ కాలే, సంజయ్ పవార్

స్వాధీనపరచుకున్న వివరములు 20 గ్రాముల బంగారు పుస్తలతాడు-02,15 గ్రాముల బంగారు చైన్ -01,10 గ్రాముల బంగారు నల్ల పూసల దండ -01,మొబైల్ ఫోన్ లు-03.మోటర్ సైకిల్ లు-2,మొత్తం స్వాధీన పరచుకున్న సొత్తు విలువ సుమారు 7,00,000/- రూపాయలు,మిగిలిన ఇద్దరు నిందితులు ఇంకా పరారీలో ఉన్నాడు. వారిని కూడా పట్టుకోవడానికి ప్రయత్నాలు. కొనసాగుతున్నాయి. కేసు సాక్ష్యాధారాలను అనుసరించి డాకాయిటి సెక్షన్ ల కేసు నమోదు చేశారు.ఈ కేసును ఛేదించడంలో ప్రతిభ కనబర్చిన పెబ్బేరు ఎస్సై , హరి ప్రసాద్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర రెడ్డి, కానిస్టేబుళ్లు, నరసింహ,భాస్కర్,నవీన్, గౌస్ పోలీసు సిబ్బందిని క్యాష్ రివార్డ్ తో ఐజి ప్రత్యేకంగా అబినధించారు.ఈ సమావేశంలో వనపర్తి జిల్లా, వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు. కొత్తకోట సీఐ, రాంబాబు , వనపర్తి సీఐ, కృష్ణ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్, నరేష్, పెబ్బేరు ఎస్సై, హరిప్రసాద్ రెడ్డి, శ్రీరంగాపూర్ ఎస్సై,రామకృష్ణ ఎస్సైలు , పోలీసు సిబ్బంది ఇతరులు పాల్గొన్నారు.

# అమిత్ షాను మంత్రి పదవి నుండి భర్తరఫ్ చేయాలి

**టీ మీడియా, డిసెంబర్ 22, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మెగా రెడ్డి నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు (ఎంపీ) డాక్టర్ మల్లు రవి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిండు పార్లమెంట్ సభలో డాక్టర్ అంబేద్కర్ ను అవమానించిన అమిత్ షాను కేంద్రమంత్రి పదవి నుండి భర్తరఫ్ చేయాలి అని అన్నారు. నాడు 30 కోట్ల ప్రజలు ఉన్న, నేడు 140 కోట్ల ప్రజలు ఉన్న దేశానికీ మార్గదర్శకంగా రాజ్యాంగంను రచించిన డాక్టర్ అంబేద్కర్ ను నిండు పార్లమెంట్ సభలో అవమానించి మాట్లాడిన అమిత్ షాను కేంద్రమంత్రి పదవి నుండి భర్తరఫ్ చేయాలి అని డిమాండ్ చేయడం జరిగింది. పీసీసీ పిలుపు మేరకు సోమవారం అన్ని మండల పార్టీ , పట్టణ పార్టీ అధ్యక్షులు, మార్కెట్ చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్ లు, వారి కార్యవర్గం, ప్రజాప్రతినిధులు వారి కేంద్రంలో ఈ అంశంపైన ప్రెస్ మీట్ పెట్టి, మంగళవారం 24వ తేదీన ఉదయం 10:00 గంటలకు చేరుకొని అంబేద్కర్ చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ర్యాలీగా వెళ్లి కలెక్టర్ ద్వారా రాష్ట్రపతి పేరు మీద మెమోరాండం ఇవ్వాలి అని తెలియచేశారు. అంబేద్కర్ ను, రాజ్యాంగంను, ప్రజాస్వామ్యంలో అపవాసం చేస్తూ మాట్లాడిన అమీషాకు హోం మంత్రి పదవిలో కొనసాగు హక్కు లేదు. తక్షణమే ప్రధానమంత్రి అమిషాను హోం మంత్రి పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పాలనను ఆరిపోసుకుంటూ హరీష్ రావు కేటీఆర్ తమకు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూ ఉన్నారు కాంగ్రెస్ పాలనలో అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోపే ఐదు గ్యారంటీలను అమలు చేశామని రెండు లక్షల రుణమాఫీ చేశామని రైతులకు 500 రూపాయలు బోనస్ ఇచ్చామని త్వరలోనే గృహలక్ష్మి కూడా అమలు చేస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ చేసిన అప్పులకు వడ్డీలు కట్టడం వలన కొద్ది వరకు హామీల్లో ముందుకు పోవడం లేదు త్వరలోనే ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేరుస్తూ ప్రజాపాలన కొనసాగిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ డిసిసి అధ్యక్షులు శంకర్ ప్రసాద్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్ , వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, మున్సిపల్ కౌన్సిలర్ బి వెంకటేశ్వర్లు, చీర్ల సత్యం సాగర్ , సుమిత్ర యాదగిరి , సత్యమ్మ శరవంద, చంద్రకళ ఎల్ఐసి కృష్ణ, భువనేశ్వరి శ్యామ్, వినోద్ యూత్ కాంగ్రెస్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ,నందిమల్ల చంద్రమౌళి, మండల నాయకులు గోపాల్ పేట్ మండల ఇంచార్జ్ సత్యశిల రెడ్డి, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్వారపోగు వెంకటేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆదిత్య, రేవల్లి మండల అధ్యక్షులు పర్వతాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# హక్కులను కాలరాస్తే ఊరు కునే ప్రసక్తే లేదు

**టీ మీడియా, డిసెంబర్ 22, అశ్వరావుపేట:**

అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం కేంద్రం లో ఆదివాసీ సంఘాల నాయకులు అత్యవసర సమావేశం కావడ జరిగింది,ఈ సందర్భంగా ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర నాయకులు బండారు సూర్యనారాయణ మట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాలలో ఆదివాసీల అమాయకత్వంను ఆసరాగా చేసుకోని ఆదివాసీ హక్కులను కొందరు వారి స్వర్థం కోసం కాలరాశే ప్రయత్నం చేస్తున్నారు.రాజకీయ పార్టీల ముసుగులో కొందరు ఆదివాసీలకు ఉన్నా సర్వహక్కులు హరించెలా వ్యవహారిస్తున్నారు అని, వారు తిరు మార్చుకోవాలనీ హితవు పలికారు, భారత రాజ్యాంగం ఐదవ షెడ్యూల్ లో ఏజెన్సీ ప్రాంతంలో సర్వహక్కులు ఆదివాసీలకే చెందుతాయి అని వారు అన్నారు,ఐదవ షెడ్యూల్ ఉన్నా ఏ ప్రాంతంలో అయ్యిన ఆదివాసీలు పర్యటించవచ్చునని ఆదివాసీ హక్కులు భంగం కలిగించ్చేలా మమ్మలను ధూషించాడం,వక్రీకరించడం చేస్తే గిరిజనేతరులపై %ూఎ,ర్% అట్రాసిటీ కేసులు పెట్టించటానికి వెనుకాడబోము అని,ఏజెన్సీ ప్రాంతంలో ఎక్కడైనా ఆదివాసీ బిడ్డలకు అన్యాయం జరిగితే ఆదివాసీ సంఘాల నాయకులు ఏక తాటి పై వచ్చి తిరుగుబావుట ఏగురవేస్త అని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఆదివాసీ నాయుకులు తంబల్లరవి, సోయంరామ్మూర్తి, వాసంవెంకటేశ్వరరావు, కారంబొజ్జి, వాసం.పోలయ్య, సోయం.ఉమామహేశ్వరావు, కారం నాగేంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సమగ్ర అభివృద్ధికై భవిష్యత్తు పోరాటాలు

- ముగ్గురు మంత్రులది వివక్షపూరిత వైఖరి
- మహాసభలో పలు తీర్మానాలు ఆమోదంలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు

**టి మీడియా, డిసెంబర్ 22 ,భద్రాద్రి కొత్తగూడెం :**




జిల్లా సమగ్ర అభివృద్ధికై భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కానున్నట్లు సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం నూతన జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు తెలియంజేశారు. స్థానిక మంచికంటి భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండు రోజులపాటు ఇల్లందు పట్టణంలో రెండ్ రోజుల పాటు జరిగిన జిల్లా మహాసభలో ప్రజా సమస్యలపై ఆమోదించిన తీర్మానాలు వెల్లడించారు.జిల్లా మహాసభలో గత మూడు సంవత్సరాల కాలంలో ప్రజా సమస్యలపై సిపిఎం నిర్వహించిన పోరాటాలు సాధించిన విజయాలు సమీక్షించుకొని భవిష్యత్తులో జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి అవసరమైన పోరాటాల రూపకల్పన చేశామని, ఆయన తెలియజేశారు. జిల్లా అభివృద్ధి పట్ల ముగ్గురు మంత్రులు కూడా వివక్షత ప్రదర్శిస్తున్నారని పేరుకే రెండు జిల్లాలు రెండు కళ్ళ లాంటివి అనే మాటలతో మభ్యపెడుతున్నారు తప్ప జిల్లా అభివృద్ధికి అవసరమైన ప్రణాళిక రూపొందించడంలో నిధులు తీసుకురావడంలో వివక్షత చూపిస్తున్నారని ఆరోపించారు. ప్రత్యేకించి జిల్లాను సస్యశ్యామలం చేసే సీతారామ ప్రాజెక్టు ద్వారా మన జిల్లాలో ఉన్న పంటలకు నీరు అందించే విధంగా జిల్లా మంత్రులు ఆలోచించడం లేదని జిల్లాకు అన్యాయం జరుగుతుందని అందుకోసం భవిష్యత్తు పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యవసాయ ఆధారిత పారిశ్రామిక జిల్లాగా కూడా ఉందని అందుకని జిల్లాలో ఉన్న సింగరేణి కేటీపీఎస్ బి టి పి ఎస్ వంటి ప్రభుత్వ రంగ సంస్థల్లో రోజురోజుకు ఉద్యోగుల సంఖ్య తగ్గిపోతుందని పాలకుల విధానాలే దీనికి కారణమని ఆయన విమర్శించారు. జిల్లాలో కొత్త పరిశ్రమలు నెలకొల్పడానికి అవకాశాలు ఉన్నాయని మైలారంలో రాగిగనులు ఫ్యాక్టరీ ఫుడ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీలు,నూతన బొగ్గు బావులు ఏర్పాటు చేస్తే జిల్లాల యువతకు ఉపాధి అవకాశాలు దొరికే అవకాశం ఉందని వీటి కోసం భవిష్యత్తు పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకంగా గ్రామ వార్డు సభల ద్వారా లబ్ధిదారులు ఎంపిక ప్రక్రియ నిర్వహించాలని డిమాండ్ చేశారు. పట్టా ఉన్నవారికే ఇల్లు మంజూరు చేస్తామనే ఆలోచన సరైంది కాదని దీనివలన కొత్తగూడెం మున్సిపాలిటీ ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, గత పాలకులు క్రమబద్ధీకరణ పట్టాలు అరకొరగా ఇచ్చి హడావిడి చేశారు తప్ప పూర్తి స్థాయిలో పట్టాల పంపిణీ జరగలేదని దీని వలన ప్రజలు తీవ్ర నష్టపోతున్నారని అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు లభించే వరకు పోరాటాల నిర్వహించాలని మహాసభ అభిప్రాయ పడిందని తెలియజేశారు. తరుగు పేరుతో వరి రైతులకు అన్యాయం చేస్తున్నారని ఖమ్మం జిల్లాలో ఒక పద్ధతి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఒక పద్ధతి దాన్యం కొనుగోలు విషయంలో జరుగుతుందని దీనిపై మంత్రులు సమాధానం కూడా చెప్పడం లేదని తరుగు పేరుతో రైతులను మోసం చేస్తున్న పట్టించుకోవడంలేదని విమర్శించారు. పోడు సాగుదారులకు గత ప్రభుత్వం ఇచ్చిన హక్కు పత్రాలు కొద్ది మందికి మాత్రమే వచ్చాయని భూమి మీద సాగులో ఉన్న ప్రతి ఒక్కరికి హక్కు పత్రాలు ఇచ్చేవరకు భవిష్యత్తు పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేశారు. పాల్వంచ మణుగూరు మున్సిపాలిటీలకు సారపాక భద్రాచలం పంచాయతీలకు ఎన్నికలు జరిపి ప్రజాపాలన అందించాలని మహాసభలో తీర్మానం చేసినట్లు తెలియజేశారు. జిల్లాలో వైద్యరంగంపై ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి పెట్టి ప్రభుత్వ హాస్పటల్ అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించాలని డాక్టర్ పోస్టులు నర్సింగ్ పోస్టులు ల్యాబ్ సౌకర్యాలు కల్పించి ఏజెన్సీ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు. నూతనంగా ప్రతిపాదించిన విమానాశ్రయం కూడా గతంలో అనేకసార్లు పేపర్ ప్రకటనలకు మాత్రమే పరిమితం అయ్యారని నిర్మాణానికి ప్రభుత్వం తగిన చొరవ చూపించాలని తద్వారా జిల్లా అభివృద్ధి అవుతుందని ఆయన సూచించారు. ఆ విధంగా ప్రభుత్వాలు ఆలోచన చేయకపోతే ప్రభుత్వాల మెడలు వంచి అభివృద్ధికి అవసరమయ్యే ప్రజా పోరాటం నిర్వహిస్తామని ఆయన తెలియజేశారు. పార్టీ శ్రేణులు నూతన సంవత్సరంలో నూతన పోరాటాలకు శ్రీకారం చుట్టబోతున్నట్లు తెలియజేశారు. ఈ మహాసభలో ముప్పై నాలుగు మందితో జిల్లా కమిటీ, పదకొండు మందితో కార్యదర్శి వర్గాన్ని ఎన్నుకున్నట్లు తెలియజేశారు. సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యం జ్యోతి, లిక్కి బాలరాజు కే బ్రహ్మాచారి అన్నవరపు సత్యనారాయణ రేపాకుల శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్ జిలకర పద్మ భూక్య రమేష్ లు పాల్గొన్నారు

# నగర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు

- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

**టీ మీడియా, డిసెంబర్ 22,ఖమ్మం:**



ఖమ్మం నగర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.ఆదివారం మంత్రి, ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, మేయర్ పునుకొల్లు నీరజ, మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 57 వ డివిజన్ రమణ గుట్టలో టి.యు.ఎఫ్.ఐ.డి.సి. నిధులు 85 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు, స్టార్మ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,లి అభివృద్ధి పనులకు, రోడ్డుకు భూమి ఇచ్చిన మదన్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. రోడ్డు నిర్మాణం బాగా ఉంటే భూముల ధరలు పెరుగుతాయని అన్నారు. భగవంతుడు ఇచ్చిన శక్తి మేరకు పేదలకు సహాయం చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. నగరంలో జనాభా పెరిగిందని పేదలు ఎక్కువగా ఉన్నారని, ఇక్కడ అధికంగా మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. రాబోయే 4 సంవత్సరాలలో పేదలకు గతంలో లాగా కాలనీలలో ఇండ్లు నిర్మించి అందించడం జరుగుతుందని అన్నారు. పేదలకు సంక్షేమ కార్యక్రమాలు అందకపోతే స్థానిక ప్రజాప్రతినిధులు, కమీషనర్ ని కలవాలని, అర్హులందరికీ పథకాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. నగరానికి నీటి సరఫరా కోసం 220 కోట్లతో అమృత్ క్రింద పనులు ప్రారంభిస్తామని అన్నారు. నగరంలో వరదల కారణంగా ముంపు రాకుండా ఉండేందుకు పనులు చేపట్టేందుకు 250 కోట్లు మంజూరు చేసామని, త్వరలో పనులు ప్రారంభించి రాబోయే వర్షాకాలంలో అటువంటి పరిస్థితులు రాకుండా చర్యలు తీసుకుంటు న్నామని అన్నారు. మున్నేరుకు రెండు వైపులా రిటైనింగ్ వాల్స్ నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, మొన్న వచ్చిన వరదలను దృష్టిలో పెట్టుకుని నూతనంగా నిపుణుల కమిటీచే అంచనాలు తయారు చేస్తున్నామని అన్నారు.డంపింగ్ యార్డ్ రోడ్డు విస్తరణ కోసం కోటి 15 లక్షలు మంజూరు చేశామని అన్నారు. నగరంలో స్లాటర్ హౌస్ నిర్మాణానికి 8 కోట్లు మంజూరు చేసామని, 500 ఎకరాలలో ఉన్న వెలుగు మట్ల అర్బన్ పార్కును నెహ్రూ జూలాజికల్ పార్క్ లాగా అభివృద్ధి చేసేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. ఖమ్మం ఖిల్లా వద్ద పదిహేను, ఇరవై కోట్లు ఖర్చు పెట్టి రోప్ వే ఏర్పాటు చేయడానికి, అక్కడ కొంత సమయం ఆహ్లాదంగా గడిపే పరిస్థితులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. డివిజన్ ల వారీగా అవసరమైన చోట నూతన రోడ్లు, డ్రైయిన్లు మంజూరు చేస్తున్నామని, వీటిని నాణ్యతతో నిర్మించి ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకొచ్చే విధంగా అధికారులు పని చేయాలని అన్నారు. రహదారుల వెంబడి, ప్రభుత్వ భూములలో ఆక్రమణలు జరుగుతుంటే మొదటి స్థాయిలోనే అధికారులు అరికట్టాలని, లేనిపక్షంలో అధికారులపై చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ,లి ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీలు అమలు అవుతున్నాయని, చక్కని ఎమ్మెల్యేను ఎన్నుకున్నారని, సమయాన్ని వృధా చేయకుండా నిరంతరం ప్రజల కోసం మంత్రి తుమ్మల పాటు పడతారని అన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ,టౌన్ ప్లానింగ్ కు సంబంధించి ఏవరైనా అక్రమ నిర్మాణాలు, పారిశుధ్య నిర్వహణపై ఫిర్యాదులు నమోదు చేసేందుకు పురపాలక కార్యాలయంలో కంట్రోల్ రూమ్, టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ,లి 57 వ డివిజన్ అభివృద్ధి కోసం 85 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు, స్టార్మ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులను నాణ్యతతో పూర్తి చేసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో 57వ డివిజన్ కార్పొరేటర్ యం.డి. రఫీద బేగం, కార్పొరేటర్ కమర్తపు మురళీ, ప్రజాప్రతినిధులు, పబ్లిక్ హెల్త్, మునిసిపల్ ఇంజినీరింగ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ వార్డ్ వాలంటరీ సమస్యలు పరిష్కరించాలి

- 26 నుండి ఐటీడీఏ ముందు నిరాహార దీక్ష

**టీ.మీడియా,డిసెంబర్22,చింతూరు:**



గ్రామ వార్డ్ వాలంటరీ యూనియన్ (సిఐటియూ)అనుబంధ సంఘం %ూూ=% రంపచోడవరం జిల్లా కమిటీ సమావేశం భూక్య కుమార్ అధ్యక్షతనలో సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా గౌరవ అధ్యక్షులు పల్లపు వెంకట్. గిరిజన సంఘం జిల్లా నాయకులు సీసం సురేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామ వార్డ్ వాలంటరీ సమస్యలు పరిష్కరించాలి. పెండింగ్ వేతనాలు చెల్లించాలి. కూటమి ప్రభుత్వం వాలంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వాలంటరీ వ్యవస్థను కొనసాగిస్తూ అలానే వాలంటీర్లకు గౌరవ వేతనంగా పదివేల రూపాయలు ఇస్తామన్న మాట నిలిబెట్టుకోవాలి. లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఉన్న వాలంటరీ అందరు కూడా దీక్ష కార్యక్రమాలు చేపడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. అదే విధంగా చింతూరు. విఆర్ పురం.కూనవరం. ఎటపాక.మండలంలో ఉన్న వాలంటీర్లు అందరు కూడా వాలంటరీ సమస్యలు పరిష్కరించాలి అలానే వాలంటరీ ఉద్యోగ భద్రత కల్పించాలి వాలంటరీ వ్యవస్థని కొనసాగించాలని ఈనెల 26.27. 28. తేదీల్లో చింతూరు ఐటీడీఏలో మూడు రోజులు పాటు దీక్ష కార్యక్రమాన్ని నాలుగు మండలాల్లో ఉన్న వాలంటీరు అందరు కూడా జయప్రదం చేయాలని అన్నారులి. ఈ సమావేశంలో గిరిజన సంఘం జిల్లా నాయకులు సీసం సురేష్.%ూూ=% రంపచోడవరం జిల్లా వాలంటరీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పొడియన్ జానీ. జిల్లా కమిటీ సభ్యులు. కలుముల మహేష్. కుమార్. సోడి దుర్గారావు . రామ్ రెడ్డి. రమేష్. స్రవంతి.పద్మావతి.శాంతి.రవి.తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు కోసం విద్యను అగ్రభాగంలో నిలిపాను

- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి


**టీ మీడియా, డిసెంబర్ 22, వనపర్తి బ్యూరో :**




రాణీ లక్ష్మీదేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వర్ణోత్సవ ఉత్సవాలలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఈ కాలేజీలో చేరిన చదవకపోయినా ఈ కళాశాలలో అత్యంత అనుబంధం ఉందని అన్నారు.నేను చదువుకొనే రోజులలో మా మామయ్య మాజీ ఎమ్మెల్యే డాక్టర్. బాలకిష్టయ్యా ఈ కళాశాల ప్రభుత్వ పరంగా చేయడానికి విశేష కృషి చేశారని అన్నారు.వనపర్తి నియోజక వర్గాన్ని విద్యలో అగ్రభాగాన నిలపడానికి చిన్నారెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి నేను పోటీపడి పనిచేశామని అన్నారు.డాక్టర్.బాలకిష్టయ్య మౌలిక వసతులు కల్పించడంలో కృషి చేస్తే శాశ్వత అభివృద్ధి కార్యక్రమాలు తాము ముందుకు తీసుకెళ్లామని అన్నారు.నా హయాములో మంజూరు అయిన బి.సి మహిళా కళాశాల , జె.ఎన్.టి.యు కళాశాల నిర్మాణాల కోసం మౌలిక వసతుల కల్పన కోసం చిన్నారెడ్డి కృషి చేయాలని పిలుపు నిచ్చారు.రాణీ లక్ష్మీదేవమ్మ కళాశాల ఎందరినో ఉన్నత స్థాయిలో నిలిపిందని దానికి కొనసాగింపుగా విద్యార్థులను తీర్చిదిద్దడానికి కృషి చేద్దామనీ కోరారు.ఆహ్వాన కమిటీ గౌరవ నిరంజన్ రెడ్డి నీ ఘనంగా సన్మానించింది. నిరంజన్ రెడ్డి వెంట వాకిటి.శ్రీధర్, నందిమల్ల.అశోక్, చిట్యాల.రాము తదితరులు ఉన్నారు.

# తుంబూరు దయాకర్ రెడ్డి గామనవడిని ఆశీర్వదించిన ఎంపీ రఘురాంరెడ్డి

**టి మీడియా, డిసెంబర్ 22 ,ఖమ్మం:**



రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి గారి మనవడు ( పెద్ద కూతురి కుమారుడు ) అన్నప్రాశన వేడుకకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి హాజరయ్యారు. నగరంలోని గొరిల్లాపార్క్ లో ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎంపీ రఘురాం రెడ్డి గారు వెళ్లి.. దయాకర్ రెడ్డి గారు, రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ తదితరులతో కలిసి చిన్నారిని మనసారా దీవించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, శ్రేణులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫార్ములా ఈ-రేసు కేసు

- నేటినుంచి నుంచి రంగంలోకి ఈడీ
- కీలకదస్త్రాలు సేకరించిన ఏసీబీ

**టి మీడియా, డిసెంబర్ 22 ,హైదరాబాద్ బ్యూరో :**




రాష్ట్రంలో కొన్ని రోజులుగా సంచలనాత్మకంగా మారిన ఫార్ములా ఈ – రేసు కేసు దర్యాప్తులో అవినీతి నిరోధకశాఖ ఏసీబీ దూకుడు పెంచింది. సంబంధిత ధ్రువపత్రాల సేకరించే పనిలో పడింది. మరోవైపు ఫెమా, నిధుల మళ్లింపు కేసు నమోదుచేసిన ఎన్?ఫోర్స్?మెంట్ డైరెక్టరేట్ ఈడీ సోమవారం నుంచి విచారణ చేపట్టనుంది. ఫార్ములా ఈ– రేసు నిర్వహణ పేరుతో రూ.54 కోట్లు విదేశీ సంస్థకు చెల్లించారని, దీంట్లో దానికి సంబంధించి నిబంధనలు పాటించలేదని పురపాలక పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్ ఇచ్చిన ఫిర్యాదుతో ఏసీబీ కేసు నమోదు చేసింది.ఫెమా ఉల్లంఘన : విదేశీ సంస్థకు నిధులు చెల్లించనప్పటికీ రిజర్వు బ్యాంకు అనుమతి తీసుకోకపోవడం ఫెమా ఉల్లంఘన అవుతుందని, దీంతో పాటు నిధుల మళ్లింపు జరిగినట్లు కూడా ఈడీ అనుమానిస్తుంది. దీంతో ఈడీ అధికారులు పీఎంఎల్ఏ చట్టం కింద కూడా కేసు నమోదు చేశారు. ఏసీబీ కేసుపై మాజీ మంత్రి కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించగా పది రోజుల వరకు అంటే ఈ నెల 30వరకు అరెస్ట్ చేయవద్దని ఆదేశించింది. మిగిలిన నిందితులైన అర్వింద్ కుమార్, బీఎల్?రెడ్డిలను ఏసీబీ అరెస్ట్ చేయాలంటే ఎలాంటి అడ్డంకులు ఎదురుకావు. విశ్వసనీయ సమాచారం ప్రకారం దీనికి సంబంధించి ఏసీబీ ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేదు. కానీ దర్యాప్తు యథావిధిగా కొనసాగిస్తుంది.

**సోమవారం రంగంలోకి ఈడీ**

2023 ఫిబ్రవరి 11న నిర్వహించిన రేసుతోపాటు 2024 ఫిబ్రవరి 10న నిర్వహించాలనుకున్న మరో రేసుకు సంబంధించి ఫార్ములా ఈ ఆపరేషన్స్ ఎఫ్?ఈవోతో పురపాలక శాఖ నిర్వహించిన ఉత్తర ప్రత్యుత్తరాల వివరాలను కూడా సేకరిస్తుంది. అసలు ఈ రేసు నిర్వహణకు ప్రతిపాదనలు ఎలా చేశారు. దీన్ని ఎవరు ఆమోదించారనే కోణంలో సమాచారాన్ని సేకరిస్తుంది. ఖర్చులు ఎలా అంచనా వేశారు? చెల్లింపులు ఎలా జరిపారు? వంటి వాటికి సంబంధించిన ప్రతి దస్త్రం తెప్పించుకుంటుంది.ఈ మొత్తం పక్రియలో పాల్గొన్న ఉద్యోగుల వివరాలను అధికారులు సేకరిస్తున్నారు. అవసరమైతే వారందరి వాంగ్మూలను నమోదు చేయనుంది. ఈ వ్యవహారంలో నిబంధనలు ఎలా ఉన్నాయి. ఉల్లంఘనలు ఎక్కడ జరిగాయనే వివరాలను జల్లడ పట్టనుంది. కేటీఆర్?ను అరెస్ట్ చేయవద్దని మాత్రమే హైకోర్టు తెలిపిందని దీంతో ఆయనతో పాటు మిగతా ఇద్దరు నిందితులను ఏసీబీ కార్యాలయానికి పిలిచి విచారించే అవకాశం ఉంది.నగదు లావాదేవీల వివరాలు సేకరించనున్న ఈడీ : మరోపక్క ఈడీ కూడా సోమవారం నుంచి దూకుడు పెంచనుంది. దానికి సంబంధించిన దస్త్రాలు పంపాలని ఆ రోజు పురపాలక పట్టణాభివృద్ధి సంస్థకు లేఖ రాయనున్నారు. సర్టిఫైడ్ జిరాక్స్ కాపీలు తీసుకొని ఇందులో విదేశీ సంస్థకు చెల్లింపులు ఎలా జరిగాయని, నగదు లావాదేవీల వివరాలు తీసుకోనున్నారు. అనంతరం నిందితులకు నోటీసులు జారీ చేసి విచారించడంతో పాటు వారి వాంగ్మూలాన్ని కూడా నమోదు చేసుకుంటుంది.



# ముక్కోటి ఉత్సవాలకు రండి

- జిల్లా కలెక్టర్‌కు ఈవో ఆహ్వానం

**టీ మీడియా, డిసెంబర్ 22,భద్రాద్రి కొత్తగూడెం:**

జనవరి 9,10 తేదీల్లో జరిగే ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు ప్రత్యేక అతిథిగా హాజరుకావాలని భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఈవో రమాదేవి ఆదివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ను ఐడీఓసీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ అర్చకులు జిల్లా కలెక్టర్ కు ఆహ్వాన పత్రిక అందించి ఆశీర్వచనాలు అందించారు. అనంతరం జిల్లా కలెక్టర్ భద్రాచలం ఆలయ ఈవోను ముక్కోటి ఉత్సవాల సందర్భంగా చేస్తున్న ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా భద్రాచలం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వసతులు కల్పించాలని సూచించారు. భక్తులకు తాగునీరు, వసతి, వైద్య, భద్రత సదుపాయాలు వంటివి అందుబాటులో ఉంచాలని చెప్పారు. ముక్కోటి వేడుకల ఏర్పాట్లు భక్తులు మెచ్చేలా ఉండాలన్నారు. వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాలని సూచించారు.

# భార్య అప్పు చేసింది భర్త బలయ్యాడు

**టి మీడియా, డిసెంబర్ 22 ,నాగర్ కర్నూల్ :**



భర్తకుతెలియకుండా భార్య అప్పు చేసింది. తీరా డబ్బులు ఇచ్చిన వ్యక్తి మందలించడంతో భర్త ఆత్మహత్యాయత్నం చేసి చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. ఈ ఘటన నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని మధుర నగర్ కాలనీలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం జిల్లా కేంద్రంలోని మధుర నగర్ కాలనీకి చెందిన గున్న ముత్యాలు (56), రజిత ఇద్దరు భార్యభర్తలు. ముత్యాలు జిల్లా కేంద్రంలోని డీఎంహెచ్ ఆఫీస్ లో అటెండర్ గా విధులు నిర్వహిస్తున్నాడు.భార్య కొన్ని రోజులు నర్సు ఉద్యోగం చేసి మానేసింది. ఈ క్రమంలో అతని భార్య రజిత భర్తకు తెలియకుండా లక్ష యాభై వేలు ఒక వ్యక్తి దగ్గర అప్పు చేసింది. ఆ వ్యక్తి శనివారం ముత్యాలు ఇంటికి వచ్చి డబ్బులు ఇవ్వాలి అని గట్టిగా నిలదీయడంతో మనస్థాపానికి గురయ్యాడు. దీంతో ఇంట్లో ఫ్యాన్ కి వేసుకొని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నిస్తుండగా స్థానికులు గమనించి కిందికి ది%శీ%పారు. వెంటనే నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా చికిత్స తీసుకుంటూ ఆదివారం మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడి తల్లి అంజనమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# రిలీజ్‌కు సంక్రాంతి సినిమాలు రెడీ

- రేవంత్ సర్కార్ నిర్ణయం ఎఫెక్ట్
- ఏపీ సర్కార్ ఏం చేస్తుందో?





**టి మీడియా, డిసెంబర్ 22 ,హైదరాబాద్ బ్యూరో :**

సినిమాల బెనిఫిట్ షోలు, టికెట్ ధరల పెంపునకు అనుమతి ఇవ్వబోమని తెలంగాణ సర్కారు ప్రకటించిన నేపథ్యంలో సంక్రాంతి సినిమాలపై ఆ ప్రభావం పడే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సంధ్య థియేటర్ ఘటన నేపథ్యంలో ప్రభుత్వం ఈ వ్యాఖ్యలు చేసింది. ఒకవేళ ప్రభుత్వం బెనిఫెట్ షోలు, టికెట్ ధరలు పెంపునకు అనుమతి ఇవ్వకపోతే రామ్ చరణ్ 'గేమ్ ఛేంజర్', బాలయ్య 'డాకూ మహారాజ్', వెంకీ 'సంక్రాంతికి వస్తున్నాం' వంటి సినిమాలు వసూళ్ల పరంగా దెబ్బతినే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు.

### ఆ సినిమాల దెబ్బే!

తెలంగాణలో ఇకపై ఎలాంటి బెనిఫిట్ షోలు ఉండవని, సినిమా టికెట్ల ధరలూ పెంచేది లేదని ఇటీవలే తెలంగాణ సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రకటించారు. 'పుష్ప2' ప్రీమియర్ సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటన, దాని తదనంతర పరిణామాలు, అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన, అల్లు అర్జున్ ప్రెస్ మీట్ ఇవి ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్‌గా ఉన్నాయి. టికెట్ రేట్లు పెంచేది లేదని తెలంగాణ సర్కారు నిర్ణయం రాబోయే సంక్రాంతి సినిమాల వసూళ్లపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు అంటున్నారు.

### 'పుష్ప2'కు టికెట్ ధరలు పెంపు

సుకుమార్ దర్శకత్వంలో అల్లు అర్జున్ హీరోగా తెరకెక్కిన చిత్రం 'పుష్ప2: ది రూల్'. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించిన ఈ మూవీ డిసెంబరు 5న ప్రపంచవ్యాప్తంగా విడుదలైంది. ఈ సినిమాకు ఇప్పటివరకూ ఏ ప్రభుత్వమూ ఇవ్వని విధంగా తెలంగాణ సర్కారు టికెట్ ధరలు పెంచుకునేందుకు అవకాశం ఇచ్చింది. అంతేకాదు, విడుదలకు ముందు రోజు అంటే డిసెంబరు 4న పెయిడ్ ప్రీమియర్ షోలకూ అనుమతి ఇచ్చింది.

### భారీగా టికెట్ల ధర పెంపు

ప్రీమియర్ షోకు టికెట్ ధరకు అదనంగా రూ.800 పెంచుకునేలా అనుమతినిచ్చింది. దీంతో సాధారణ థియేటర్‌లో టికెట్ ధర రూ.1000 దాటిపోగా, మల్టీప్లెక్స్‌లలో పన్నులతో కలిపి రూ.1200లకు పైనే అయింది. అలాగే, విడుదలైన రోజు నుంచి నాలుగు రోజులు ఒక్కో టికెట్ ధర దాదాపు రూ.500 వరకూ ఉంది. దీంతో 'పుష్ప2' భారీగా వసూళ్లు సాధించింది. తొలి రోజు అత్యధికంగా రూ.294 కోట్లు వసూలు చేసి చరిత్రకెక్కింది. ఇప్పుడు ఏకంగా రూ.1500 కోట్లకు పైగా వసూళ్లతో బాక్సాఫీసు వద్ద కాసుల వర్షం కురిపిస్తోంది.

### పూర్తిగా మారిపోయిన సీన్

మరోవైపు సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. ఇందులో భాగంగానే అల్లు అర్జున్ ను అరెస్ట్ చేశారు. ఆ తర్వాత ఆయన బెయిల్‌పై బయటకు వచ్చారు. ఈ ఘటనపై ప్రతి పక్షాలు ప్రభుత్వంపై విమర్శలు చేయటం, అల్లు అర్జున్‌ను పరామర్శించేందుకు ఆయన ఇంటికి సినీతారలు క్యూ కట్టడం వంటి ఘటనలపైనా సామాజిక మాధ్యమాల వేదికగా తీవ్ర చర్చ జరిగింది. అలాగే తెలుగు రాష్ట్రాలురీ సహా దేశవ్యాప్తంగా ఈ ఘటనలు హాట్ టాపిక్ గా మారాయి.

### సీఎం స్పందన

ఈ క్రమంలోనే అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి సంధ్య థియేటర్ ఘటన, తదనంతర పరిణామాలపై సమాధానం ఇచ్చారు. థియేటర్ వద్ద జరిగిన విషాదకర ఘటన విషయంలో అల్లు అర్జున్ సహా, సినీ ప్రముఖులు కనీసం మానవీయ కోణంలోనూ స్పందించలేదని వ్యాఖ్యానించారు. సామాన్యుల ప్రాణాలు పోతున్నా సరే ప్రత్యేక సదుపాయాలు కల్పించాలంటే మాత్రం కుదరదని తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా ఈ విషయాన్నే స్పష్టం చేశారు. దీంతో రాబోయే సంక్రాంతి సినిమాలపై ప్రభుత్వ నిర్ణయం తీవ్ర ప్రభావం చూపనున్నట్లు తెలుస్తోంది.

### మూడు బడా సినిమాలు

రాబోయే సంక్రాంతి కానుకగా మొదటగా ప్రేక్షకులను పలకరించే చిత్రం రామ్ చరణ్-దర్శకుడు శంకర్ కాంబినేషన్ లో తెరకెక్కిన 'గేమ్ ఛేంజర్'. రూ.450కోట్ల బడ్జెట్ తో తెరకెక్కిన ఈ పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్ జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. పుష్ప2కు ఇచ్చినట్లే స్పెషల్ ప్రీమియర్‌కు అనుమతి లభిస్తుందని, టికెట్ ధరల పెంపుతో పాటు, బెనిఫిట్ షోలకు అనుమతి వస్తుందని చిత్ర బృందం అందుకు తగిన ఏర్పాట్లకు సిద్ధమవుతోంది. పుష్ప2 ను దాటేలా వసూళ్లు రాబట్టే అవకాశం ఉందని అంచనాలు కూడా వేశారు.

### సర్కార్ నిర్ణయంతో గందరగోళ పరిస్థితి!

అయితే, ఇప్పుడు తెలంగాణ సర్కారు ప్రకటనతో గేమ్ ఛేంజర్ వసూళ్లు తారుమారయ్యే పరిస్థితి ఏర్పడింది. బెనిఫిట్ షోల సంగతి పక్కన పెడితే, టికెట్ ధరల పెంపునకు అనుమతి ఇవ్వబోమని ప్రభుత్వం చెప్పడం ఒకరకంగా షాక్ తగిలినట్లే. మరోవైపు, అటు సీఎం ప్రకటన, ఇటు అల్లు అర్జున్ ప్రెస్ మీట్‌తో ఈ అంశం మరింత హీటెక్కింది. ఈ పరిస్థితుల్లో టికెట్ ధరల పెంపునకు అనుమతి ఇచ్చే అవకాశం లేనట్లే.

### బరిలో బాలయ్య

అలాగే సంక్రాంతి బరిలో నిలిచిన మూవీ 'డాకూ మహారాజ్'. నందమూరి నటసింహం బాలకృష్ణ కథానాయకుడిగా బాబీ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ ఇది. ఈ మూవీ టికెట్ ధరల పెంపునకు కూడా అవకాశం ఉంటుందని భావించారు. తాజా నిర్ణయంతో వసూళ్లు ఆశించిన స్థాయిలో వచ్చే అవకాశం లేదంటున్నారు.బాలయ్య గత చిత్రం 'భగవంత్ కేసరి' ఫుల్ రన్‌లో దాదాపు రూ.130 కోట్లు వసూలు చేసింది. అప్పుడు టికెట్ ధరల పెంపు, బెనిఫిట్ షోలు ఉన్నాయి.

ఇప్పుడు అవేవీ లేకుండా ఆ మార్కును అందుకోవడం కష్టంగా కనిపిస్తోంది. వీటితో పాటు వస్తున్న మరో మీడియం బడ్జెట్ మూవీ 'సంక్రాంతికి వస్తున్నాం'. ఇది మాస్ మూవీ కాదు. పక్కా కుటుంబ ప్రేక్షకులే లక్ష్యంగా దీన్ని తీర్చిదిద్దుతున్నారు. విక్టరీ వెంకటేశ్ హీరోగా అనిల్ రావిపూడి డైరెక్షన్ లో ఈ మూవీ రాబోతోంది. ప్రీమియర్, బెనిఫిట్ షోలు లేకపోయినా, టికెట్ ధరలు పెంచుకునే వెసులుబాటు ఉంటుందని భావించారు. ఈ మూవీకి కూడా దిల్‌రాజు నిర్మాత కావడం గమనార్హం. ప్రభుత్వం నిర్ణయంతో దీనిపై ప్రభావం పడే అవకాశం ఉంది.

### ఏపీ సర్కార్ ఏం చేస్తుందో?

ఇండస్ట్రీ లెక్కలు తారుమారు చేయనున్న ప్రభుత్వం నిర్ణయంపై సినీ పెద్దలు ఎలా స్పందిస్తారో చూడాల్సి ఉంది. మరోవైపు, తెలంగాణ సర్కారు బాటలోనే ఏపీ ప్రభుత్వం నడుస్తుందా? సంక్రాంతి సినిమాలపై అక్కడి ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఎందుకంటే, 'పుష్ప 2' టికెట్ ధరల విషయంలో చివరి వరకూ ఏపీలో సస్పెన్స్ కొనసాగింది.

# రాయచోటిలో నాటు తుపాకీ కాల్పులు

- ఒకరు మృతి




**టి మీడియా, డిసెంబర్ 22 ,అన్నమయ్య :**

జిల్లాలో నాటు తుపాకీ కాల్పుల ఘటనలో ఒకరు మృతి చెందారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో తుదిశ్వాసను విడిచినట్లు వైద్యులు వెల్లడించారు.ఇంటింటికీ తిరిగి పూసలు, దండలు వంటి చిరు సామగ్రి అమ్ముకుని జీవనం సాగించే కుటుంబాలు వారివి. సంచార జీవనం చేస్తూ ఒక్కో ఊరిలో కొన్ని రోజులపాటు గుడారాలు వేసుకొని కాలం వెళ్లదీసేవారు. అలాంటి వ్యక్తులపై నాటు తుపాకీతో దుండగులు కాల్పులు జరిపిన ఘటన అన్నమయ్య జిల్లాలో చోటుచేసుకుంది. ఈ కాల్పుల్లో ఒకరు మృతి చెందగా, మరొకరు తీవ్రగాయాలపాలైయ్యారు. గుర్తు తెలియని వ్యక్తులు ఈ ఘటనకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. ప్రస్తుతం దీనిపై పోలీసులు విచారణ జరుపుతున్నారు.వివరాల్లోకి వెళ్తే.. అన్నమయ్య జిల్లా రాయచోటి మండలం మాధవరం సమీపంలో నాటు తుపాకుల కాల్పులు కలకలం రేపాయి. గుడారాల్లో నివసిస్తూ చిరు వ్యాపారం చేసుకుని జీవనం సాగించేవారిపై తుపాకీ కాల్పులు జరగడంపై అనేక అనుమానాలు రేకెత్తుతున్నాయి. పూసలు, దండలు వంటి సామగ్రి అమ్ముకుని జీవనం సాగించే కుటుంబాలు 10 రోజులుగా కాటమయ్యగుండు వద్ద గుడారాలు వేసుకుని నివసిస్తున్నారు. తెల్లవారుజామున హనుమంతు, రమణ అనే ఇద్దరు వ్యక్తులు వ్యాపారం కోసం మద్దెలకుంట గ్రామానికి నడుచుకుంటూ వెళు న్న సమయంలో మార్గంలో ఉన్న గుట్ట వద్ద కాల్పులు జరిగాయి. గుట్టచాటు నుంచి దుండగులు నాటుతుపాకులతో కాల్పులు జరపడంతో ఇద్దరూ ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. హనుమంతు పొట్ట నుంచి తూటా వీపువైపునకు దూసుకెళ్లింది. రమణకు నడుము వద్ద తూటా తగిలింది. ఇరువురికీ తీవ్ర రక్తస్రావం కావడంతో ఇద్దరూ తమ వద్దనున్న రుమాలు, పంచెలను గాయాలకు చుట్టుకొని అతి కష్టం మీద గుడారాల వద్దకు చేరుకున్నారు. వారిని కుటుంబసభ్యులు రాయచోటి ఆస్పత్రికి తరలించగా వైద్యులు ప్రాథమిక చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం ఇద్దరినీ కడప రిమ్స్‌కు తరలించారు. అక్కడ %×.జ.ఖ%.లో చికిత్స పొందుతూ హనుమంతు మృతిచెందారు. రమణకు చికిత్స కొనసాగుతోంది. హనుమంతుకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. తమకు ఎవరితోనూ శత్రుత్వం లేదని, ఎవరు కాల్పులు జరిపారో తెలియడం లేదని బాధిత కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు.

**కేసు నమోదు చేసిన పోలీసులు:** కాల్పుల ఘటనతో అప్రమత్తమైన పోలీసులు రాయచోటి ప్రభుత్వాసుపత్రికి వెళ్లి బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. కాల్పులు జరిపిన వారి కోసం గాలింపు చర్యలు చేపడుతున్నారు. బాధితులది సంబేపల్లి మండలం గా పోలీసులు గుర్తించారు. తమపై ఎవరూ కాల్పులు జరిపారో తెలియదని గాయపడిన వారు చెప్పడంతో దర్యాప్తు ఆలస్యం అవుతోందని పోలీసులు వెల్లడించారు. కానీ వీరిద్దరిలో ఒకరు మృతి చెందడం చాలా దురదృష్టకరమని పోలీసులు తెలిపారు. డబ్బులు కోసం సుఫారీ తీసుకుని నిందితులు ఇలాంటి ఘాతుకానికి పాల్పడి ఉంటారేమోనని పోలీసులు పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. రాయచోటి నియోజకవర్గంలో నాటు తుపాకుల తయారీ, వాటితో డబ్బుల కోసం ప్రజల్ని బెదిరించిన ఘటనలు జరిగిన సందర్భాలు అనేకం ఉన్నాయి. 15 రోజుల కిందటే కలికిరి మండలంలో ఇలాగే నాటు తుపాకులతో కాల్పులు జరిపి డబ్బులు లాక్కున్న ఘటనలు జరిగాయి. తాజాగా చోటుచేసుకున్న ఘటన కూడా అలాంటిదేనా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# అల్లుఅర్జున్ సినీ హీరో కావొచ్చు, కానీ సంధ్య థియేటర్ ఘటనపై స్పందించిన డీజీపీ

**టి మీడియా, డిసెంబర్ 22 , కరీంనగర్ బ్యూరో:**



పోలీసులు ఏ వర్గానికి వ్యతిరేకం కాదని, పౌరుల భద్రత తమకు ముఖ్యమని రాష్ట్ర డీజీపీ డా.జితేందర్? తెలిపారు. కరీంనగర్? జిల్లా కొత్తపల్లిలో కొత్తగా నిర్మించిన భరోసా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సంధ్య థియేటర్? ఘటనపై డీజీపీ స్పందించారు. తాము ఏ వర్గానికి వ్యతిరేకం కాదని, అల్లు అర్జున్ సినీ హీరో అయినా క్షేత్రస్థాయిలో పరిస్థితులను అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సమాజంలో శాంతిభద్రతలు ఫరిఢవిల్లాలంటే పౌరులు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఆయన గుర్తు చేశారు.సినీ ప్రమోషన్? కంటే పౌరుల భద్రత, రక్షణే తమకు ప్రాధాన్యత అని డీజీపీ స్పష్టం చేశారు. ఇలాంటి ఘటనలు జరగటం సమాజానికి ఏమాత్రం మంచిది కాదని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం స్త్రీ, పిల్లల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యమిస్తుందని, అందువల్లే ప్రతి జిల్లా కేంద్రంలో భరోసా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో 20 ఎస్పీ కార్యాలయాలు, మరో 9 కమిషనరేట్లు ఉన్నాయని, ఇప్పటి వరకు 27 భరోసా కేంద్రాలను ప్రారంభించినట్లు డీజీపీ చెప్పారు. కరీంనగర్?లో భరోసా కేంద్రాన్ని నిర్మించేందుకు ఎస్?బీఐ సీఎస్?ఆర్? నిధులను వెచ్చించామన్నారు. దాదాపు 6,800 చదరపు అడుగుల భవనాన్ని నిర్మించిందని వివరించారు.సినిమాల్లో హీరోలైనా బయట మాత్రం పౌరులే. క్షేత్రస్థాయి పరిస్థితులను కూడా తెలుసుకోవాలి. చట్టానికి లోబడి పోలీసు శాఖ పని చేస్తుంది. తప్పు ఎవరు చేసినా కేసులు నమోదు చేస్తాం. పౌరుల రక్షణే మాకు ప్రాధాన్యం. అల్లు అర్జున్‌కు మేం వ్యతిరేకం కాదు. చట్టప్రకారం అల్లు అర్జున్‌పై చర్యలు తీసుకున్నాం. సంధ్య థియేటర్ ఘటన దురదృష్టకరం." - జితేందర్?, డీజీపీమోహన్?బాబు విషయంలో చట్టప్రకారం చర్యలు : అంతకుముందు ఐజీ రమా రాజేశ్వరితో కలిసి డీజీపీ భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. పౌరులు భరోసా కేంద్ర సేవలను వినియోగించుకోవాలని కోరారు. రాష్ట్రంలో నక్సలిజం లేదని తాము భావించడం లేదన్నారు. ఇక్కడి వారు పొరుగు రాష్ట్రాల్లో నాయకత్వం వహిస్తున్నారని తెలిపారు. సినీ నటుడు మోహన్‌బాబు విషయంలో చట్ట ప్రకారం నడుచుకుంటామని డీజీపీ జితేందర్? స్పష్టం చేశారు.

# చుండ్రు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు

- ఆ షాంపూలు వాడకూడదని నిపుణుల సూచన

**టి మీడియా, డిసెంబర్ 22 ,ఆరోగ్యం:**



ప్రస్తుతం చుండ్రు సమస్య అనేది సర్వసాధారణంగా మారిపోయింది. ప్రతి ఒక్కరూ చుండ్రు పొట్టులాత రాలుతుందని ఆవేదన చెందుతుంటారు. ముఖ్యంగా చలికాలంలో ఎక్కువగా చుండ్రు సమస్య వేధిస్తుంది. దీని కారణంగా జుట్టు రాలిపోవడమే కాకుండా తలలో దురద, ముఖంపై చిన్న చిన్న మొటిమలు కూడా వస్తుంటాయి. అయితే కొన్ని చిట్కాలు పాటిస్తే చలికాలంలో ఎక్కువగా వేధించే చుండ్రు సమస్యను తగ్గించుకోవచ్చని నిపుణులు అంటున్నారు. ఈ నేపథ్యంలోనే ఎలాంటి జాగ్రత్తలు పాటిస్తే ఈ సమస్య నుంచి ఉపశమనం పొందొచ్చో ఇప్పుడు తెలుసుకుందాం.మనలో చాలా మంది సరిగ్గా శుభ్రం చేసుకోకపోవడం వల్ల డాండ్రఫ్ వస్తుందని అనుకుంటారు. కానీ అదంతా అపోహ. పొడి తల వారిలో కూడా ఎక్కువగా కడగడం వల్ల కూడా వస్తుంది. ఇంకా ఫంగల్ ఇన్?ఫెక్షన్లు, ఒత్తిడి, వయసు కూడా చుండ్రు సమస్యకు కారణం అవుతుంది. అలాగే హార్మోన్లు కూడా డాండ్రఫ్ సమస్యలో కీలక పాత్ర పోషిస్తుంది. మహిళలతో పోల్చుకుంటే పురుషుల్లో ఈ సమస్య ఎక్కువగా ఉంటుంది."

**డాక్టర్ శైలజ సూరపనేని, డెర్మటాలజిస్ట్**

### ఈ జాగ్రత్తలు తప్పనిసరి

ముఖ్యంగా కొందరు మార్కెట్లోకి ఏ కొత్త షాంపూ వచ్చినా ప్రయత్నిస్తుంటారు. అయితే, ఇలా వాడడం వల్ల కూడా డాండ్రఫ్ సమస్య ఎక్కువయ్యే అవకాశం ఉందని చెబుతున్నారు.ఇంకా గాఢత ఎక్కువగా ఉన్న షాంపూలను వాడుకోకూడదని నిపుణులు సూచిస్తున్నారు. చుండ్రు సమస్య మరి ఎక్కువగా మారితే, వైద్యులు సూచించిన షాంపూలను వాడుకుంటే మంచిదని సలహా ఇస్తున్నారు.అలాగే ఒత్తిడి ఎక్కువ కావడం వల్ల కూడా చుండ్రు సమస్య పెరిగే అవకాశం ఉంటుందని అంటున్నారు. అందుకే ఒత్తిడిని తగ్గించుకోవడానికి నిత్యం ధ్యానం, యోగా లాంటివి చేయాలని సూచిస్తున్నారు.చలికాలంలో రోజూ తలస్నానం చేయడం మంచిది కాదని నిపుణులు ఇలా చేయడం వల్ల కుదుళ్ల నుంచి ఉత్పత్తయ్యే నూనెలు మొత్తం తొలగిపోయి చుండ్రు సమస్య తలెత్తుతుందని వివరిస్తున్నారు.ముఖ్యంగా విటమిన్ 'బి', జింక్ వంటివి అధికంగా లభించే వాల్‌నట్స్, గుడ్లు, ఆకుకూరలు, కూరగాయలను ఆహారంలో భాగం చేసుకోవాలని నిపుణులు అంటున్నారు. ఇవి కుదుళ్లు పొడిబారకుండా చేసి చుండ్రు రాకుండా అడ్డుకుంటాయని వివరిస్తున్నారు.చలికాలంలో వీలైనంత వరకు హెయిర్ స్టైలింగ్ ఉత్పత్తులను ఉపయోగించకపోవడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఈ సమయంలో ఉండే వాతావరణ పరిస్థితుల కారణంగా కుదుళ్లు సులభంగా పొడిబారిపోతాయని అంటున్నారు. ఫలితంగా ఈ సీజన్లో ఇలాంటి వాటిని ఉపయోగిస్తే.. వాటిలోని రసాయనాల ప్రభావం వల్ల సమస్య మరింత పెరిగే అవకాశం ఉంటుందని హెచ్చరిస్తున్నారు.

గమనిక: ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది

# 2034 లోనే జమిలి ఎన్నికలు

పడుతుందా అంటే.. నిజమే పదేళ్లు పడుతోంది. జమిలి ఎన్నికల వెనక ఉన్న చిక్కుముడులు అలాంటివి. ముఖ్యంగా 129వ రాజ్యాంగ సవరణ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టింది కేంద్రం. జమిలి 2034 వరకు సాధ్యం కాదని ఎందుకు చెబుతున్నారంటే.. ఇదిగో ఈ 129వ రాజ్యాంగ సవరణ వల్లే. ఈ రాజ్యాంగ సవరణ బిల్లు చట్టంగా మారితే.. సాధారణ ఎన్నికల తరువాత ఏర్పాటు అయ్యే లోక్‌సభ తొలి 'సిటింగ్ డే'కు రాష్ట్రపతి నోటిఫికేషన్ జారీ చేస్తారు. అదే అపాయింటెడ్ డేగా మారుతుంది.

**అపాయింటెడ్ డే' అంటే ఏమిటీ**

ఈ 'అపాయింటెడ్ డే' అంటే ఏంటంటే.. కేంద్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడినప్పుడు.. 'ఇవాళ్టి నుంచి కొత్త ప్రభుత్వం నడుస్తుంది' అని ఈ దేశ రాష్ట్రపతి ఒక తేదీని నోటిఫై చేస్తారు. ప్రస్తుతం 18వ లోక్ సభ నడుస్తోంది. సో, 19వ లోక్‌సభ ఏర్పడినప్పుడే.. అంటే 2029లోనే మళ్లీ అపాయింటెడ్ డేని నోటిఫై చేసే అవకాశం ఉంటుంది. కాబట్టి.. 2034లోనే జమిలి జరిగే అవకాశం ఉంది. ఆ అపాయింటెడ్ డే రోజు నుంచి దేశంలోని అన్ని రాష్ట్రాల అసెంబ్లీలు కూడా లోక్‌సభ కాలపరిమితితోపాటే ముగుస్తాయి. ఆ తర్వాత నుంచి లోక్‌సభకు, రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు జరుగుతాయి. దీన్నే ఇంకాస్త అర్థమయ్యేలా చెప్పుకుందాం.

**జమిలి ఎన్నికలు జరగాల్సి వస్తే..!**

జమిలి ఎన్నికలు అనేవి.. 2029లో జరిగే సార్వత్రిక ఎన్నికల తర్వాతే ఆచరణలోకి వస్తుంది. అంటే.. 2029లో కూడా జమిలి జరగదు అనే అర్థం. ఎలా అంటే.. 2029 మే నెలలో జనరల్ ఎలక్షన్స్ జరిగితే.. అప్పుడు 19వ లోక్‌సభ ఏర్పడుతుంది. ఆ లోక్‌సభ ఏర్పడిన మొదటి సిటింగ్ డేట్‌ని రాష్ట్రపతి నోటిఫై చేస్తారు. ఫర్ ఎగ్జాంపుల్ 2029 జూన్ 1వ తేదీని 'అపాయింటెడ్ డే'గా రాష్ట్రపతి నిర్ధారిస్తే.. ఆ తర్వాత ఏర్పడే రాష్ట్రాల అసెంబ్లీలన్నీ ఆ లోక్‌సభతో పాటే ముగుస్తాయి. సో, సీఎం చంద్రబాబు చెప్పినట్టు ఆంధ్రప్రదేశ్‌లో 2029లోనే ఎన్నికలు జరుగుతాయి. ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం అసెంబ్లీలకు సైతం 2029లోనే ఎన్నికలు ఉంటాయి.

**తెలంగాణలో ఎన్నికలు ఎప్పుడు..?**

ఇక తెలంగాణ, రాజస్తాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌కు 2023లో ఒకేసారి ఎన్నికలు జరిగాయి. తెలంగాణతో సహా ఆ రాష్ట్రాలకు 2028 నవంబర్- డిసెంబర్‌లోనే అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి. మళ్లీ 2033 నవంబర్ వరకు తెలంగాణలో ప్రభుత్వం కొనసాగుతుంది. ఇందాక చెప్పుకున్నట్టు అపాయింటెడ్ డేట్.. 2029 జూన్ 1 నుంచి మొదలై 2034 మే నెలలో ముగుస్తుంది. అంటే 2033లో జరిగే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు, 2034లో జరిగే లోక్‌సభ ఎన్నికలకు మధ్య 6 నెలల గ్యాప్ ఉంటుంది. ఆ గ్యాప్ వరకు రాష్ట్రపతి పాలన విధించే అవకాశం ఉందని రాజ్యాంగ నిపుణులు చెబుతున్నారు.

**మిగిలిన రాష్ట్రాల్లోనూ ఇదే ఫార్ములా..?**

అదే విధంగా 2028 మే, జూన్ నెలల్లో కర్నాటక, త్రిపుర, మేఘాలయ, నాగాలాండ్ రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు జరుగుతాయి. ఆ రాష్ట్రాల ప్రభుత్వాల గడువు 2033 మే, జూన్ నెలల్లో ముగుస్తాయి. అంటే.. 2034తో జరిగే లోక్‌సభ ఎన్నికలతో ఆ రాష్ట్రాలకు ఏడాది వ్యవధి ఉంటుంది. ఇక్కడ ఏకంగా ఏడాది గ్యాప్ వస్తోంది కాబట్టి ఆ ఏడాదికే అసెంబ్లీ ఎన్నికలు పెట్టడమో.. లేదా రాష్ట్రపతి పాలన అమలు చేయడమో చేస్తారు. మిగిలిన రాష్ట్రాల్లోనూ ఇదే ఫార్ములా అప్లై చేస్తారు. వ్యవధి తక్కువ అయితే రాష్ట్రపతి పాలన.. వ్యవధి ఎక్కువగా ఉంటే మళ్లీ ఎన్నికలు పెట్టడం అనే ఫార్ములా అప్లై చేయొచ్చు. ఇక్కడ రాష్ట్రపతి నోటిఫై చేసే 'అపాయింటెడ్ డే' అనేది చాలా ఇంపార్టెంట్. ఆ 'అపాయింటెడ్ డే' 2029లో మాత్రమే సాధ్యం. ఎందుకో ఇందాక చెప్పుకున్నాం. లోక్‌సభ ఏర్పడిన తొలి సిటింగ్ డేని 'అపాయింటెడ్ డే'గా పరిగణిస్తారు కాబట్టి.. 2029లో కూడా సాధారణ ఎన్నికలు సాధారణంగానే జరుగుతాయి. అంటే.. 2034లో మాత్రమే జమిలికి అవకాశం ఉంటుంది అనేది నిపుణులు చెబుతున్న మాట.

**ఒకేసారి ఎన్నికలకు ఏర్పాట్లు ఎలా..?**

ఇదొక్కటే కాదు.. లోక్ సభకు, అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు జరపాలంటే.. ఆ సన్నద్ధతకు కూడా సమయం ఇవ్వాల్సి ఉంటుంది. ఉదాహరణకు ఈవీఎంల సంగతే తీసుకుంటే.. దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలకు లక్షల సంఖ్యలో ఈవీఎంలు అవసరం అవుతాయి. ఇప్పుడు అందుబాటులో ఉన్న ఈవీఎంలకు కనీసం మూడింతల ఈవీఎంలు అవసరమవుతాయనేది అంచనా. అంటే.. కొత్తగా లక్షలాది ఈవీఎంలను సమకూర్చుకోవాలి. వీటిని తయారుచేయాలంటే కనీసం 2 నుంచి 3 ఏళ్ల సమయం పడుతుంది. ఇక భద్రతాపరంగా కూడా చాలా పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయాలి. సున్నితమైన రాష్ట్రాలు, అత్యంత సున్నితమైన పోలింగ్ బూత్‌ల దగ్గర భద్రతాబలగాలు భారీగా మోహరించాల్సి ఉంటుంది. సో, రక్షణపరంగా ఒకేసారి ఎన్నికలకు తీసుకోవాల్సి జాగ్రత్తలు చాలా ఉన్నాయి. మరోవైపు.. ఉద్యోగులను, ఎన్నికల సిబ్బందిని, దేశవ్యాప్తంగా ఎన్నికల సరంజామాను తరలించేందుకు వాహనాలను ఉపయోగించాల్సి ఉంటుంది. ఇంత ప్లానింగ్ జరగడానికి కచ్చితంగా సమయం పడుతుంది. ఆ రకంగా చూసినా సరే.. 2034 వరకు జమిలి ఎన్నికలు జరిగే అవకాశమే లేదనేది న్యాయ నిపుణులు అభిప్రాయం.

**ఉన్న అడ్డంకులు ఏంటీ?**

జమిలి ఎన్నికలకు చాలా అడ్డంకులు కనిపిస్తున్నాయి. బహుశా అడ్డంకులు అనడం కూడా కరెక్ట్ కాదేమో.. కొన్ని అంశాలు ఒకదానికొకటి లింక్ అయి ఉన్నాయి. మరీ ముఖ్యంగా మహిళా రిజర్వేషన్లకు, జమిలి ఎన్నికలకు లింక్ పెడుతున్నారు. కాని, మహిళా రిజర్వేషన్లను అమలు చేయాలంటే ముందుగా ఏం చేయాలో తెలుసా.. జనగణను పూర్తిచేయాలి. ఆ తరువాత నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలి. మహిళా రిజర్వేషన్లకు వీటికి సంబంధం ఏంటి అంటే.. ఆ చట్టంలో అలాగే ఉంది కాబట్టి. మహిళా రిజర్వేషన్ల చట్టంలో జన గణనను, డీలిమిటేషన్ ప్రక్రియను లింక్ చేశారు.

**నియోజకవర్గాల పునర్విభజన ప్రభావం**

నిజానికి 2026 తరువాతనే నియోజకవర్గాల పునర్విభజన- డీలిమిటేషన్ పూర్తి చేయాల్సి ఉంటుంది. 20 ఏళ్ల క్రితం కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంలోని 82వ ఆర్టికల్‌కు సవరణ చేసింది. దాని కారణంగా 2026 వరకు డీలిమిటేషన్ చేసే అవకాశమే లేదు. డీలిమిటేషన్ చేయాలంటే.. ముందుగా జనాభా లెక్కలు తేలాలి. చెప్పుకోడానికి 140 కోట్ల జనాభా అంటున్నాం గానీ.. అధికారిక లెక్కలు లేవు. నిజానికి 2021లోనే జనగణన జరగాల్సింది. కాని, కరోనా కారణంగా వాయిదా పడిన జనగణనను.. ఇప్పటికీ పెండింగ్‌లో పెడుతూ వచ్చారు. ఇప్పటికిప్పుడు జనగణన మొదలుపెట్టినా.. లెక్కలన్నీ రావడానికి కనీసం ఏడాది నుంచి రెండేళ్లు పడుతుంది. ఈ జనాభా లెక్కలను బట్టి నియోజకవర్గాల పునర్విభజన ఉంటుంది. ఆ డీలిమిటేషన్ ప్రక్రియ కూడా ఆషామాషీగా చేసేదేం కాదు. 2026లో మొదలుపెడితే అది పూర్తవడానికి మూడేళ్ల నుంచి నాలుగేళ్లు పట్టొచ్చు. అప్పటికే 2029 ఎన్నికలు పూర్తైపోవచ్చు కూడా.

**డీలిమిటేషన్‌లో వివాదాలు ఎలా?**

ఇక్కడ మరో లాజిక్ కూడా చెబుతున్నారు ఎక్స్‌పర్ట్స్. 2001లో చేసిన రాజ్యాంగ సవరణ ప్రకారం లోక్‌సభ సీట్ల సంఖ్యను 2026 తర్వాత పెంచుకోవచ్చు. 2026 తర్వాత జరిగే మొదటి జనాభా లెక్కల ప్రకారం.. అంటే 2031లో జరిగే సెన్సస్ ప్రకారం నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ జరుగుతుందని భారత ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో కనిపిస్తోంది. దీనర్థం.. 2026 తర్వాత జరిగే మొదటి జనాభా లెక్కల కంటే ముందు డీలిమిటేషన్ చేయడం కుదరదు. అది 2031 జనాభా లెక్కల ప్రకారమే జరుగుతుంది. డీలిమిటేషన్ కమిషన్ తన తుది నివేదికను ఇవ్వడానికి మళ్లీ 3, 4 ఏళ్లు తీసుకోవచ్చు. అక్కడితోనే ఆగిపోదు. జనాభా నిష్పత్తి మార్పులను బట్టి డీలిమిటేషన్‌లో వివాదాలు తలెత్తొచ్చు.

**ఆర్టికల్ 82కు సవరణలు..!**

ఒకవేళ జమిలి ఎన్నికలకు, మహిళా రిజర్వేషన్లకు గనక లింక్ పెట్టినట్టైతే.. ఇప్పట్లో జమిలి జరిగే అవకాశమే లేదు. ఒకవేళ వచ్చే 2029 ఎన్నికల్లోనైనా మహిళలకు రిజర్వేషన్ ఇవ్వాలనుకుంటే.. ఆర్టికల్ 82కు సవరణలు చేయడం తప్పనిసరి అవుతుంది. ఇప్పటికిప్పుడు మోదీ సర్కార్ ఆలోచన ఎలా ఉందని అంచనా వేస్తున్నారంటే.. 2025లో జనాభా లెక్కల సేకరణ జరిపి.. 2027 నాటికి నియోజకవర్గాల పునర్విభజనను పూర్తి చేసి.. ఆ తరువాత వచ్చే ఎన్నికల్లో మహిళ రిజర్వేషన్లను అమలు చేయాలని భావిస్తున్నారు. ఓవైపు ఇంత పెద్ద ప్రక్రియ జరుపుతున్న కేంద్రం.. 2029లోనే జమిలికి వెళ్తుందా, వెళ్లగలదా అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. సో, ఏ రకంగా చూసుకున్నా సరే.. 2029 వరకూ ఎట్టి పరిస్థితుల్లోనూ జమిలి ఎన్నికలు జరిగే అవకాశమే కనిపించడం లేదని నిపుణులు చాలా గట్టిగా చెబుతున్నారు. అదే సమయంలో.. మహిళా రిజర్వేషన్ల అమలు కూడా కనుచూపుమేరలో కనిపించడం లేదు.